జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 115 | హైదరాబాద్, జులై 09 ఆదివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

### వరంగల్‌లో రూ.6109 కోట్ల పనులకు...

# మోడీ శంకుస్థాపన

## దేశాభివృద్ధిలో తెలంగాణది కీలక పాత్ర

## కెసిఆర్ అవినీతి ఢిల్లీ వరకు పాకింది...

## ఓరుగల్లు సంకల్ప సభలో బిఆర్ఎస్ పై మోడీ విమర్శల దాడి ..





వరంగల్ : వరంగల్‌లో ప్రధాని మోడీ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా రూ. 6,100 కోట్ల విలువైన అభివద్ధి పనులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు. అందులో రూ. 521 కోట్లతో వ్యయంతో కాజీపేటలో నిర్మించనున్న వ్యాగన్ తయారీ పరిశ్రమకు, రూ. 3,441 కోట్ల ఎకనామిక్ కారిడార్‌లో భాగంగా వరంగల్-మంచిర్యాల జాతీయ రహదారి విస్తరణ పనులకు, రూ. 2,147 కోట్లతో జగిత్యాల- కరీంనగర్- వరంగల్ ఇంటర్ కారిడార్ పనులు ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రధాని మోడీ తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించారు. తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలుపుతున్నట్టుగా చెప్పారు. అనంతరం హిందీలో తన ప్రసంగాన్ని కొనసాగించారు. తెలంగాణ ఏర్పడి 9 ఏళ్లు పూర్తవుతుందని గుర్తుచేశారు. దేశాభివృద్ధిలో తెలంగాణది కీలక పాత్ర అని చెప్పారు. దేశ ఆర్థికవృద్ధిలో కూడా తెలంగాణాది ప్రధాన భూమిక అని తెలిపారు. దేశాభివద్ధిలో తెలుగువారి ప్రతిభ కీలకంగా మారిందని చెప్పారు.

(మిగతా 2లో..)

## తెలంగాణకు అన్యాయం చేసిన మోడీని తన్ని తరమడం ఖాయం: కెటిఆర్..



హైదరాబాద్ :ప్రధాన మంత్రి మోడీ పర్యటన మెత్తం ఆత్మవంచన, పరనింద అన్న తీరుగా కొనసాగిందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రధానమంత్రి ప్రస్తావించిన అభివృద్ధి కార్యక్రమాల నుంచి మొదలుకొని తన ప్రసంగం మొత్తం అసత్యాలతో కొనసాగిందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన ప్రతిసారి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కేవలం ఇక్కడి ప్రభుత్వం పైన అవాకులు చవాకులు పేలడం, అసత్యాలు మాట్లాడడం అలవాటుగా మారిందన్నారు. ప్రధాన మంత్రి మోడీ తెలంగాణ రాష్ట్రానికి ఏం చేయగలరో చెప్పకుండా, ఉపన్యాసం ఇచ్చి ఉత్త చేతులతో వెళ్లిపోవడం పరిపాటిగా మారిందన్నారు.

(మిగతా 5లో..)

## మోడీ, రాహుల్ కి కెసిఆర్‌ని తిట్టుడే పని: హారీష్ రావు..



హైదరాబాద్: ప్రధాని మోడీకి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి కెసిఆర్ ని తిట్టడం తప్ప మరోపని లేదని మంత్రి హారీష్ రావు మండిపడ్డారు.. తెలంగాణకు ద్రోహం చేసిన ఈ ఇద్దరు నేతలు కెసిఆర్ సారధ్యంలో సాధించిన ప్రగతిని చూసి ఓర్వలేక అడ్డమైన ఆరోపణలు, ఆబద్దాలు చెబుతున్నారంటూ ధ్వజమెత్తారు..వరంగల్ బిజెపి సంకల్ప సభలో మోడీ బిఆర్ఎస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలకు కౌంటర్ ఇచ్చిన మంత్రి ఎవరూ రాష్ట్రానికి వచ్చిన సీఎం కేసీఆర్‌ను తిడుతున్నారని అన్నారు. (మిగతా 2లో..)

# గడువు మరోసారి పొడిగింపు




ఢిల్లీ: కృష్ణా నదీ జల వివాదాల పరిష్కార ట్రిబ్యునల్ గడువును కేంద్రం మరోసారి పెంచింది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాద పరిష్కారంపై తీర్పు ఇవ్వాల్సి ఉన్నందున కేంద్రం ఈ గడువు పొడిగించినట్లు సమాచారం. ఈ మేరకు కేంద్ర జలశక్తి శాఖ ఉత్తర్వులు విడుదల చేసింది. 2024 మార్చి 31 వరకు కేంద్ర ప్రభుత్వం కృష్ణా ట్రైబ్యునల్ గడువు పొడిగించింది. ఈ ఏడాది ఆగస్టు 1వ తేదీ నాటికి ట్రిబ్యునల్ తీర్పు వెలువరించాల్సి ఉంది. ఇరు రాష్ట్రాల వాదనలు ఇంకా కొనసాగుతుండటం, తీర్పు ఇవ్వడానికి మరికొంత సమయం తీసుకుంటుండటంతో ట్రైబ్యునల్. గడువు పొడిగించింది.

### కిసాన్ సర్కార్‌తో మన జీవితాల్లో

# వెలుగులు నింపుకుందాం: కేసీఆర్



మహారాష్ట్ర: కిసాన్ సర్కార్‌తో మన జీవితాల్లో వెలుగులు నింపుకుందామని తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పిలుపునిచ్చారు. మహారాష్ట్రకు చెందిన పలువురు సీఎం కేసీఆర్ సమక్షంలో తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గులాబీ కండువా కప్పి పార్టీలోకి వారిని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. మహారాష్ట్రతో తెలంగాణది 'రోటీ బేటీ' బంధమన్నారు. రెండు రాష్ట్రాల ప్రజల నడుమ మొదటి నుంచి సామాజిక బాంధవ్యమని, మహారాష్ట్ర అభివృద్ధికి మేం కట్టుబడి ఉన్నామన్నారు. మహారాష్ట్ర నుంచే బీఆర్ఎస్ దేశవ్యాప్తంగా విస్తరించడం ఆనందంగా ఉందని, తొమ్మిదేళ్లలో తెలంగాణ అభివృద్ధి సంక్షేమం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.ఇదే స్ఫూర్తితో మహారాష్ట్రను కూడా ప్రగతిపథంలో నడిపించుకుందామన్నారు. దేశంలో ప్రస్తుత రాజకీయాలు పదవుల వెంట పరుగులు తీస్తున్నాయని, మహారాష్ట్రలో చీలికల పేచీలను దేశ ప్రజలు గమనిస్తున్నారన్నారు. యువత దేశంలో గుణాత్మక మార్పు దిశగా ఆలోచన చేయాలన్నారు. పరివర్తన చెందిన భారతదేశంతోనే అభివృద్ధి సాధ్యమని, దేశ ప్రజలను చైతన్యపరచాల్సిన బాధ్యత యువతపైనే ఉందన్నారు. ఇతర దేశాలు ఎట్లా అభివృద్ధి చెందుతున్నాయి.. మన దేశ పరిస్థితి ఎట్ల ఉందని, దేశ పరిస్థితి గురించి ఆలోచించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేశంలో అవసరానికి మించి అందుబాటులో ఉన్న నదీజలాలు, తదితరాలను దేశ పాలకులు సరైన రీతిలో వినియోగించలేకపోతున్నారని, అంతర్జాతీయ మార్కెట్ భారతదేశ ఇజ్జతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.అభివృద్ధి నిరోధకులకు ఓట్లు వేసుకుంటూ ఇంకెన్నాళ్లు అభివృద్ధి దూరంగా ఉండాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్ రూపంలో అభివృద్ధి మీ ఇంటి గడప ముందు నిలబడ్డదన్నారు. కిసాన్ సర్కార్‌తో మన జీవితాల్లో వెలుగులు నింపుకుందామని, తెలంగాణలో జరిగినట్టు మహారాష్ట్రలో ప్రగతి ఎందుకు సాధ్యం కాదో చూద్దామన్నారు. ఆబ్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదంతో బీఆర్ఎస్ దేశవ్యాప్తంగా విస్తరిస్తోందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు సహా తెలంగాణ అభివృద్ధిని చూసేందుకు తెలంగాణలో పర్యటించాలని నేతలకు సూచించారు.అందుకు అవసరమైన ఏర్పాట్లను చేస్తామని చెప్పారు.




## ఈనెల15న హైదరాబాద్ లో బీసీ రాజకీయ ప్లీనరీ సమావేశం

**బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్ ప్లీనరీ వాల్ పోస్టర్స్ విడుదల**



ఆసిఫాబాద్ జిల్లా జూలై 8 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని బీసీ సంఘం కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్ ఆధ్వర్యంలో శనివారం బీసీ రాజకీయ ప్లీనరీ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ ఈనెల15న హైదరాబాద్ ఎల్బీనగర్ లోని కేబీఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగే బీసీ రాజకీయ ప్లీనరీ సమావేశం జరుగుతుందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకొని రాజకీయ అధికారానికి దూరం చేస్తున్నారని అన్నారు.పార్టీలకు అతీతంగా బీసీ రాజ్యాధికారం దిశగా బీసీలు అందరూ అడుగులో అడుగు వేసి ప్లీనరీ తో దశ దిశ నిర్ణయించడం జరుగుతుందని, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం జిల్లా నాయకులు పురుషోత్తం బాలేష్, ప్రధాన కార్యదర్శి గాజుల జక్కయ్య, గుర్నులే మారుతి, యూత్ అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్, నాగరాజు, రైతు అధ్యక్షుడు వైరగాడే మారుతి పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## రగులుతున్న భూగోళం పుస్తకాన్ని ఆవిష్కరించిన బండారు దత్తాత్రేయ...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):పర్యావరణ పరిరక్షణ లో భాగంగా శ్రీమతి ఎ. శివ పార్వతి ఆధ్వర్యంలో రగులుతున్న భూగోళం పుస్తకాన్ని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆవిష్కరించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జాగృతి సొసైటీ, జాగృతి వినియోగదారుల సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో జరిగిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో దత్తాత్రేయ మాట్లాడుతూ ఒక పుస్తకం రాయాలంటే ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి కష్టపడితేనే సాధ్యమన్నారు.పర్యావరణ అనేది ప్రకృతి వర ప్రసాదం అని ప్రకృతి సమతుల్యత కాపాడడానికి అందరు పాటుపడాలని, పర్యావరణ పరిరక్షణ కొరకై శివ పార్వతి రాసిన పుస్తకం అందుకు దోహదపడుతుందని అన్నారు. హైదరాబాద్ చుట్టు పక్కన ఉన్న ప్రదేశాలు కాలుష్యం తో నిండి పోయాయని,శివ పార్వతి లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని కాలుష్య రహిత దేశం కోసం అందరు సహకరించాలని అన్నారు.శివ పార్వతి తన 35 ఏళ్ళ సమాజ సేవలో భాగంగా పర్యావరణ హితానికి ఆమె చేసిన పోరాటాల సారాంశమే ఈ రగులుతున్న భూగోళం పుస్తకం అని అన్నారు.ఈ కార్యక్రమం లో హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ ఎస్. మల్లారెడ్డి,భీమ్ రెడ్డి,వేముల గౌరీ శంకర్ రావు, రచయిత్రి కె. అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ, రాహుల్ కి కెసిఆర్‌ని తిట్టుడే పని: హరీష్ రావు..

(మొదటి పేజీ తరువాయి)

మొన్న రాహుల్ వచ్చిన, ఈ రోజు ప్రధాని మోదీ వచ్చినా వాళ్లకు తిట్టుడే పని విమర్శించారు. మోడీ ప్రభుత్వం తెలంగాణ పథకాలను కాపీ కొట్టిందని విమర్శించారు. తాము మంచిగా పని చేయకపోతే ఢిల్లీలో అవార్డులు ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. ఢిల్లీలో అవార్డులు ఇస్తూ గల్లీలో తిడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణకు పెట్టుబడులు వస్తున్నాయని మోడీనే అంటున్నారని.. మరి పెట్టుబడులు వస్తున్నాయంటే కేసీఆర్ గొప్పతనం కాదా? అని ప్రశ్నించారు.తెలంగాణకు మోడీ ఏం చేశారో చెప్పాలని అన్నారు. రూ. 20వేల కోట్ల రూపాయిలు కోచ్ ఫ్యాక్టరీని గుజరాత్ కు తరలించుకుపోయిన మోడీ తమకు మాత్రం కేవలం 500 కోట్ల వ్యాగన్ ఫ్యాక్టరీని ఇస్తూ గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు.. కోచ్ ఫ్యాక్టరీ వస్తే 40వేల ఉద్యోగాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా వచ్చేవని,ఈ వ్యాగన్ ఫ్యాక్టరీ వల్ల అన్ని ఉద్యోగాలు వస్తాయా అంటూ మోడీని నిలదీశారు.. లడ్డూలు మీ గుజరాత్ కు, పిప్పర మెంట్ లు మాకునా అంటూ ప్రశ్నించారు..ఈడీ, సీబీఐలు మోదీకి అండగా ఉండొచ్చని.. తమకు తెలంగాణ ప్రజలు అండగా ఉంటారని అన్నారు. తెలంగాణకు నిధులు ఇచ్చినట్టుగా మోడీ చెబుతున్నారని.. అయితే అందులో నిజం లేదని రాష్ట్రానికి రావాల్సిన నిధులనే ఆపారని ఆరోపించారు. కేంద్రానికి నిజంగా తెలంగాణపై ప్రేమ ఉంటే నిజంగా తమకు రావాల్సిన డబ్బులు ఇవ్వాలని కోరారు. నీతి అయోగ్ చెప్పినా డబ్బులు ఇవ్వడం లేదని విమర్శించారు. బావుల కాడా మీటర్లు పెట్టాలేదనీ 21 వేల కోట్లు ఆపింది మీరు కాదా? అని ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధిని మోడీ ప్రభుత్వం అడ్డుకుంటుందని ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధి చెందుతుంటే కళ్ళలో మంటలు లేస్తున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే తెలంగాణకు గిరిజన యూనివర్సిటీ ఇవ్వాలని అన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఇవ్వలేదని.. బురద జల్లుడు తప్ప బీజేపీ చేసేందేమి లేదని అన్నారు.

# పీర్జాదిగూడలో రూ 4.39కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి మల్లారెడ్డి మేయర్ వెంకట్ రెడ్డి





మేడిపల్లి, జూలై 8 (ప్రజాపాలన ప్రతినిధి ): అభివృద్ధి లోనుం, అవార్డులను దక్కించుకోవడంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ రాష్ట్రంలోనే నెంబర్ వన్ అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి కితాబిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 142 మున్సిపాలిటీలకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ ఆదర్శం అన్నారు. మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్లో రూ. 4.39 కోట్ల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు మేయర్ జక్క వెంకట్ రెడ్డితో కలిసి మంత్రి మల్లారెడ్డి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగామంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో కుల, మత, ప్రాంత బేదం లేకుండా సర్వ మతాలకు, సర్వ కులాలకు ఒకేటే సమీకృత వైకుంఠదామం నిర్మించి పీర్జాదిగూడ యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. మేయర్ జక్క వెంకట్ రెడ్డి సారథ్యంలో పీర్జాదిగూడ పాలకవర్గ సభ్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అద్భుతమైన అభివృద్ధి కార్యక్ర మాలను చేపడుతున్నారన్నారు. తడి-పొడి చెత్త సేకరణ, స్వచ్ఛలీగ్, గ్రీనరీ, బెస్ట్‌మున్సి పాలిటీ. ఇలా అనేక అంశాలలో పీర్జాదిగూడకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు వచ్చాయన్నారు. రూ. 7.5 కోట్లతో వెజ్, నాన్ వెజ్ మార్కెట్, రూ. 26కోట్లతో పర్వతాపూర్ రోడ్డు, అన్ని కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థతో పాటు ప్రజలకు సకల వసతులను కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఎస్ఎన్‌డీపీ పనులు వేగంగా సాగుతున్నాయని త్వరలోనే పూర్తవుతాయన్నారు. రూ. 4.39 కోట్ల అభివృద్ది పనుల వివరాలు 9వ డివిజన్పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీలో రూ. 43లక్షలతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్డును మంత్రి ప్రారంభించారు. 9, 10వ డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్‌లో రూ. 37లక్షలతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ , సిసి రోడ్డును, అదేవిధంగా మల్లికార్జున్ నగర్‌లో రూ. 40లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. 15వ డివిజన్ లోని శ్రీనివాస్ నగర్ కాలనీలో రూ. 15 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు, 3వ డివిజన్ లోని సాయి ఐశ్వర్య కాలనీలో రూ. 35లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, రూ. 49లక్షలతో ఏర్పాటు చేసిన భూగర్భ డ్రైనేజీ లైన్‌ను మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. 4వ డివిజన్ ఓఆర్ఆర్ - %××% లో భాగంగా రూ. 60లక్షలతో ఏర్పాటు చేయనున్న గాంధీ నగర్ ఫీడర్ లైన్లను, డిస్ట్రిబ్యూషన్ లైన్లను ప్రారంభించారు. 5వ డివిజన్లోని భూలక్ష్మి నగర్ కాలనీ, బీపీఎం గ్రీన్ ల్యాండ్స్ కాలనీల్లో రూ. 50లక్షలతోచేపట్టిన భూగర్భ డ్రైనేజీ శంకుస్థాపన చేశారు. 6వ డివిజన్ లోని రాయంచ కాలనీలో రూ. 15లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డును, నరసింహారెడ్డి కాలనీలో రూ. 40లక్షలతో నిర్మించిన బీటి రోడ్డును, బీఎస్ఎన్ఎల్ కాలనీలో రూ. 16లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును మంత్రి ప్రారంభించారు. అలాగే 26వ డివిజన్లోని శంకర్ నగర్ కాలనీలో రూ. 39లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డుపనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బైటింటి శారద ఈశ్వర్ రెడ్డి, పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, పట్టణ పెద్దలు, జలమండలి అధికారులు, మున్సిపల్ అధికారులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వరంగల్‌లో రూ.6109 కోట్ల పనులకు...

# మోడీ శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

**కెసిఆర్ అవినీతి ఢిల్లీ వరకు పాకింది...**

కేసీఆర్ ప్రభుత్వం అంటే అత్యంత అవినీతి ప్రభుత్వం అని.. ఇప్పుడు వారి అవినీతి ఢిల్లీకి కూడా పాకిందని ప్రధాని మోడీ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడమే బీఆర్ఎస్ ప్రభుత్వ పని , వారికి పొద్దున లేస్తే అదే పని అని మండిపడ్డారు. కుటుంబాన్ని పెంచిపోషించడమే కేసీఆర్ సర్కార్ పని పని అని విమర్శించారు. కేసీఆర్ కుటుంబం స్కామ్‌ల్లో ఇరుక్కుందని , కేంద్ర దర్యాప్తు సంస్థలు వాటిని వెలికితీసే పనిలో పడ్డాయని అన్నారు.. వరంగల్ లో నిర్వహించిన బిజెపి విజయ సంకల్ప సభలో ఆయన ప్రసంగిస్తూ, తొలుత తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించిన మోడీ.. భద్రకాళి అమ్మవారి మహాత్యానికి, సమ్మక్క-సారలమ్మ శౌర్యానికి, రాణి రుద్రమ వరాక్రమానికి నిదర్శనమైన వరంగల్‌కు రావడం సంతోషంగా ఉందని అన్నారు. ఒక బీజేపీ కార్యకర్తగా తాను వరంగల్‌కు వచ్చానని చెప్పారు. జనసంఘ్ కాలం నుంచి ఈ ప్రాంతం తమ భావజాలానికి బలమైన కోటగా ఉందని అన్నారు. ఇక తన ప్రసంగంలో కెసిఆర్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు..కుటుంబ పాలన, అవినీతి ప్రభుత్వం అంటూ పదే పదే వక్కాణించారు. దేశంలోని కుటుంబ పార్టీలన్నింటికీ అవినీతి పునాది ఉందని తెలంగాణ ప్రజలు గమనించాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని ఆరోపించారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం అవినీతిని పెంచి పోషించిందని మండిపడ్డారు.

కేసీఆర్ ప్రభుత్వం చేసింది 4 పనులు మాత్రమేనని.. ఉదయం, సాయంత్రం మోడీని, కేంద్ర ప్రభుత్వాన్ని దుర్భాషలాడటం.. ఒక కుటుంబాన్ని అధికార కేంద్రీకృతం చేసి తెలంగాణకు వారే యజమాని అని నిరూపించుకోవడం.. తెలంగాణ ఆర్థికాభివృద్ధిని అడ్డుకోవడం.. తెలంగాణను అవినీతిలో ముంచడం అంటూ మోడీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గత 9 సంవత్సరాలలో మొత్తం ప్రపంచంలో భారతదేశం గర్వం పెరిగిందని అన్నారు. అందరూ భారతదేశం వైపు చూస్తున్నారని.. దీని వల్ల తెలంగాణ కూడా లాభపడిందని తెలిపారు. గతంలో కంటే ఎక్కువగా పెట్టుబడులు వస్తున్నాయని.. తెలంగాణ యువత దీని వల్ల లబ్ది పొందుతున్నారని, వారికి ఉద్యోగాలు లభిస్తున్నాయని చెప్పారు. ఎక్కడైనా అభివృద్ధి కోసం రాష్ట్రాలు కలిసి పనిచేస్తాయని.. అవినీతి కోసం ఢిల్లీ, తెలంగాణ ప్రభుత్వాలు కలిసి పనిచేస్తున్నాయని విమర్శించారు. ఇందుకోసమేనా తెలంగాణ యువత ఆత్మబలి దానాలు చేసిందని? ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం 9 ఏళ్లలో ఏం చేసిందో చెప్పాలని అన్నారు. కేసీఆర్ అవినీతి నుంచి దృష్టి మళ్లించే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు.

ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేశారని అన్నారు. టీఎస్‌పీఎస్సీ స్కామ్‌తో యువత ఎంతో నష్టపోయారని అన్నారు. కాంగ్రెస్ అయినా, బీఆర్ఎస్ అయినా తెలంగాణ ప్రజలకు రెండూ ప్రాణాంతకమే అని అన్నారు. ఈ రెండింటి నుంచి తెలంగాణ ప్రజలను కాపాడాలని కోరారు. తెలంగాణ వర్సిటీల్లో మూడువేల అధ్యాపక పోస్టులు భర్తీ చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో 15 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. నిరుద్యోగ యువతకు రూ. 3 వేల భృతి ఇవ్వలేదని అన్నారు.

కేసీఆర్ ప్రభుత్వంపై సర్పంచ్‌లు ఆగ్రహంగా ఉన్నారని అన్నారు. 9 ఏళ్లలో కేంద్రం గ్రామపంచాయితీలకు లక్ష కోట్లకు పైగా నిధులు ఇచ్చిందని చెప్పారు. ఆ నిధులను తెలంగాణ ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందని విమర్శించారు. తాము రైతుల పంటకు మద్దతు ధర ఇస్తామని హామీ ఇచ్చి.. చేసి చూపించామని అన్నారు. తెలంగాణకు మెగా టెక్స్‌టైల్ పార్క్ ఇచ్చామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం మాత్రం ఎస్సీలు, ఎస్టీలు, పేదలను మోసం చేసిందని విమర్శించారు. ఆదివాసీ గ్రామాలకు ఎలాంటి మౌలిక సౌకర్యం కల్పించడం లేదని మండిపడ్డారు. తాము ఆదివాసీ ప్రాంతాల్లో ఆరులైన్ల రహదారులు వేస్తున్నామని చెప్పారు. ఈ సభకు వచ్చిన జనాన్ని చూస్తే హైదరాబాద్‌లో కొందరికి నిద్రపట్టదని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. గతాన్ని ప్రస్తావిస్తూ, బీజేపీ తొలుత సాధించిన రెండు లోక్‌సభ సీట్లలో ఒకటి హన్మకొండ అని అన్నారు. ఈ రోజు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ అని అన్నారు. అందులో తెలంగాణ అతి ముఖ్యమైన భూమిక అని చెప్పారు. 2021 మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బీజేపీ ట్రైలర్ చూపించిందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను అడ్రస్ లేకుండా చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. "అబ్ కీ బార్ బిజెపి సర్కార్" అని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు.

# బిచ్చగాడు @ 7.5 కోట్లు

ముంబై, జూలై 8, : ప్రపంచంలోనే అత్యంత సంపన్న బిచ్చగాడు ఇండియాలోనే ఉన్నాడని మీకు తెలుసా ముంబైలో 2 బీహెచ్‌కే ఫ్లాట్ అతని సొంతం. అతని ఆస్తి విలువ ఎంతంటే..: ప్రపంచంలో అత్యంత సంపన్నులు ఎవరంటే.. ముందుగా గుర్తొచ్చే పేర్లు ఎలాన్ మస్క్, జెఫ్ బెజోజ్. అదే ఇండియా విషయానికొస్తే.. ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ. ఇవన్నీ కానీ ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడైన 'బిచ్చగాడు' ఎవరో మీకు తెలుసా వీధుల్లో అడుక్కుంటూ జీవితం గడిపేవారు సంపన్నులు ఎలా అవుతారు అని మీరు ఆలోచిస్తే.. పొరబడినట్టే! ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడైన బిచ్చగాడు.. ఇండియాలోనే ఉన్నాడు. అతని పేరు భారత్ జైన్. అతని ఆస్తుల విలువ తెలిస్తే షాక్ అవ్వాల్సిందే..ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం.. ప్రపంచంలోనే అత్యంత సంపన్నమైన బెగ్గర్.. భారత్ జైన్. ముంబై వీధుల్లో భిక్షాటన చేస్తూ కనిపించే ఈ జైన్ నెట్ వర్త్ దాదాపు రూ. 7.5కోట్లు! భిక్షాటన నుంచే అతనికి నెలకు రూ. 60వేల నుంచి రూ. 75వేల వరకు వస్తుంది. అంతేకాకుండా.. ముంబైలో రూ. 1.2కోట్లు విలువ చేసే ఓ 2బీహెచ్‌కే ఫ్లాట్ కూడా భారత్ జైన్ సొంతం! థానే ప్రాంతంలో రెండు దుకాణాలు కూడా అతనికి ఉన్నాయి. వాటి నుంచి జైన్‌కు నెలకు రూ. 30వేల వరకు రెంట్ వస్తుంది.ఛత్రపతి శివాజి మహరాజ్ రైల్వే స్టేషన్, అజాద్ మైదాన్ ప్రాంతంలో భిక్షాటన చేస్తుంటాడు భారత్ జైన్. తన వెనుక ఎంత ఆస్తి ఉన్నా.. ఇప్పటికీ భిక్షాటన చేస్తూనే ఉన్నాడు. రోజంతా ఎంత కష్టపడినా.. చాలా మందికి వందల్లోనే జీతం ఉంటోంది. అలాంటిది.. భారత్ జైన్ రోజుకు రూ. 2వేల నుంచి రూ. 2,500 వరకు సంపాదిస్తున్నాడు. ముంబై పరేల్ ప్రాంతంలోని ఓ 1 బీహెచ్‌కేలో జైన్ తన కుటుంబంతో నివాసముంటున్నాడు జైన్. అతని పిల్లలు కాన్వెంట్ స్కూల్‌కు వెళ్లి విద్యాభ్యాసాన్ని పూర్తి చేశారు. ఇతర కుటుంబసభ్యులు కిరాణా దుకాణాల్లో పని చేస్తుంటారు. భిక్షాటన మానుకోవాలని భారత్ జైన్‌కు వాళ్లందరు సూచిస్తుంటారు. కానీ అతను మాత్రం 'అస్సలు వదలను' అనే చెబుతుంటాడు!

## పద్మశాలి సంఘం శాశ్వత సభ్యత నమోదు కార్యక్రమం



శంకరపట్నం జూలై 08 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండల కేంద్రంలో శనివారం పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పద్మశాలి సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇప్పటి వరకు మండలంలోని 150 మంది పద్మశాలీలు శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నట్లు సంఘం మండల కోశాధికారి వంగ సత్యనారాయణ తెలియజేశారు. ఈ సభ్యత నమోదు కార్యక్రమంలో సలహాదారు గాజుల కుమారస్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ బిక్షపతి, ప్రధాన కార్యదర్శి ఒడ్నాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెకు బీఎస్పీ మద్దతు



శంకరపట్నం జూలై 08 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండల కేంద్రంలో మూడు రోజులుగా గ్రామపంచాయతీ సిబ్బంది నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు శనివారం బీఎస్పీ మండల శాఖ మద్దతును తెలియజేసింది. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జక్కని సంజయ్ మాట్లాడుతూ జిపి కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సత్వరమే నెరవేర్చలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది తోపాటు, బీఎస్పీ మండల అధ్యక్షుడు భాస్కర్, ప్రధాన కార్యదర్శి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ పోటీల్లో యువత సద్వినియోగపరుచుకోవాలి

చేవెళ్ల జులై 8,(ప్రజాపాలన ):కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ విద్యార్థి విద్యార్థినిలు పోటీలో పాల్గొని తమ ప్రతిభను చాటాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం సీనియర్ నాయకుడు సున్నపు వసంతం పిలుపునిచ్చారు. శనివారం చేవెళ్ల మండలకేంద్రంలో శ్రీ చైతన్య కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ అగిరెడ్డి,సొసైటీ చైర్మన్ వెంకట్ రెడ్డి కలిసి విద్యార్థులతో రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ పోటీలో పాల్గొనేందుకు విద్యార్థులతో రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం లోని అన్ని మండలాలలో రాజీవ్ గాంధీ ఆన్లైన్ యూత్ క్విజ్ పోటీల్లో విద్యార్థినీ, విద్యార్థులను పాల్గొని తన ప్రతిభను చాటుకోవాలని సూచించారు. విద్యార్థినీలకు టాప్ యాంకర్ సాధించిన వారికి ఎలక్ట్రిక్ స్కూటర్ బహుమతిగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. మిగతా వారికి టాప్ నలభై మందికి బహుమతులు అందజేయనున్నట్లు వివరించారు. మొదటి బహుమతిగా లాప్టాప్ ,రెండవ బహుమతిగా స్మార్ట్ ఫోన్ తదితర బహుమతులను అందజేయనున్నట్లు వివరించారు. ఉదయం 10 గంటల నుంచి 6 గంటల వరకు యూత్ ఆన్లైన్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని చెప్పారు . 60 ప్రశ్నలతో కూడిన 60 నిమిషాలలో పూర్తి చేయాలని తెలిపారు. రేపు 9వ తేదీన చివరి తేదీగా ఉందని రిజిస్ట్రేషన్ చేసుకుని నేరుగా పరీక్షను రాయవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, చేవెళ్ల సొసైటీ చైర్మన్ దేవర వెంకటరెడ్డి , చేవెళ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారు వెంకటరెడ్డి , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ , చేవెళ్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుశాంత్, అభి తదితరులు తోపాటు శ్రీ చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ పూర్వ విద్యార్థికి ఐఐటీ ఖరగ్పూర్‌లో సీటు: ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్



ఆసిఫాబాద్ జిల్లా జులై 8 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల(మోడల్ స్కూల్)కి చెందిన పూర్వ విద్యార్థి జాడి అజయ్ ఐఐటీ ఖరగ్పూర్ లో ఎంటెక్ కోర్సులో సీటు సాధించినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ శనివారం తెలిపారు. 6 నుండి 10వ తరగతి వరకు మోడల్ స్కూల్ లో చదివిన అజయ్,2017లో 10వ తరగతిలో 9.7 జీపీఏ సాధించి బాసర ట్రిపుల్ ఐటీ లో బి.టెక్ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్) పూర్తి చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఆ తర్వాత గేట్ ప్రవేశ పరీక్షలో ఆల్ ఇండియా 8644వ ర్యాంకు సాధించి ప్రతిష్టాత్మక విద్యా సంస్థ ఐఐటీ ఖరగ్పూర్ లో %జూజు% లో సీటు సాధించినట్లు తెలిపారు. ఆసిఫాబాద్ మండలంలోని జెండాగుడ గ్రామానికి చెందిన అజయ్ తండ్రి ఆత్మారాం రేషన్ డీలర్ గా తల్లి మల్లీశ్వరి గృహిణి. జిల్లాకు చెందిన అజయ్ ఐఐటీలో ప్రవేశం పొందడం గర్వకారణం అని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అజయ్ ను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

# గురు నానక్ విద్యాసంస్థలలో ఏర్పాటైన ‘ఆల్టెయిర్’ కంపెనీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్



ఇబ్రహింపట్నం జూలై తేది 8 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీం పట్నం, హైదరాబాద్‌లోని గురు నానక్ ఇన్‌స్టిట్యూషన్స్‌తో కలిసి వివిధ ఇంజనీరింగ్ స్ట్రీమ్‌లలో “సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ని స్థాపిస్తున్నది. శ్రీ బి.ఎస్. రమేషా, హెడ్, ఆల్టెయిర్ అకడమిక్ ఇనిషియేటివ్స్ 7 జూలై, 2023న గురునానక్ ఇన్‌స్టిట్యూ షన్ ను సందర్శించి ‘సెంటర్ ఆఫ్ ఎక్స లెన్స్’ని స్థాపించారు. గురునానక్ విద్యా సంస్థలు పరిశ్రమలతో భాగస్వామ్యం కలిగి ఉండడం మరియు నైపుణ్యం కలిగిన విద్యార్థులతో కలిసి పనిచేయడం పట్ల నిజంగా మక్కువ కలిగి ఉంది. ఈ దృక్పథం కింద, మేము ప్రపంచవ్యాప్తంగా అనేక సంస్థలతో భాగస్వామ్యం కలిగి ఉన్నాము. ఈ దృక్కోణంలో పని చేయగల నైపుణ్యత గల అధ్యాపకులు మా వద్ద ఉన్నందున ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లను అమలు చేయడంలో మేము విజయవంతమయ్యాము మరియు విద్యార్థులను దాని వైపు మళ్లించడం ద్వారా అద్భుతాలు చేయగలము. ఆల్టెయిర్‌తో సరికొత్త భాగస్వామ్యం వచ్చింది. విద్యార్థులు ఇన్ఫర్మేటిక్స్ మరియు కంప్యూటింగ్ టెక్నాలజీలను నేర్చుకోవడంలో సహాయపడటానికి, ఆల్టెయిర్ యొక్క అత్యంత అధునాతన సాఫ్ట్‌వేర్ సొల్యూషన్‌లను ఉపయోగించి 1 డి నుండి 3 డి -ఆధారిత మోడలింగ్ విధానాలకు పూర్తి ప్రక్రియను అందించడంలో సహాయపడటానికి, కళాశాల క్యాంపస్‌లో ఒక ఇన్నోవేషన్ సెంటర్‌ని ఏర్పాటు చేయడానికి ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఉపయోగపడుతుంది. ఇది ఇంజినీరింగ్ తరగతి గదులకు అత్యాధునికమైన ఆల్టెయిర్ రాపిడ్ మైనర్, డేటా అనలిటిక్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫారమ్‌ను కూడా తీసుకువస్తుంది. ఈ సంస్థ తో భాగస్వామ్యం రేపటి పరిశ్రమ అవసరాలను తీర్చే పర్యావరణ వ్యవస్థను రూపొందించడానికి వీలు కల్పిస్తుంది. సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లి వైస్ చైర్మన్ గురునానక్ ఇన్‌స్టిట్యూషన్స్ మాట్లాడుతూ మేము నిజంగా యువతను పరిశ్రమకు అందించడం కోసం చాలా కష్టపడుతున్నామని, ఇందుకుగాను హనీవెల్, ఈపిఎఎమ్, వర్చుసా, హెచ్‌సిఎల్ మరియు మరెన్నో కంపెనీలతో ఇప్పటికే ఎంవోయూలు చేసుకున్నామని చెప్పారు. డాక్టర్ హెచ్.ఎస్.సైనీ, మేనేజింగ్ డైరెక్టర్, గురునానక్ ఇన్‌స్టిట్యూషన్స్ మాట్లాడుతూ విద్యార్థులు పరిశ్రమ ఆధారిత నైపుణ్యాలను నేర్చుకోవడానికి మరియు ప్లేస్‌మెంట్‌లలో సహాయపడటానికి ఈ కేంద్రం సహాయపడుతుందని అన్నారు. రాష్ట్రంలో అల్టెయిర్‌తో ఇలాంటి కేంద్రాన్ని ఏర్పాటు చేసిన మొదటి సంస్థ గురు నానక్ విద్యాసంస్థలే అని కూడా ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా వై ఎస్ ఆర్ జయంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన గణపారపు మురళి ముదిరాజ్**



బోనకల్ జులై 8 ప్రజా పాలన ప్రతినిధి:దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వైయస్ ఆర్ టి పి నాయకులు మధిర నియోజకవర్గ పరిధిలోని శనివారం బోనకల్ మండలంలో ముష్టికుంట్ల గ్రామంలో మండల నాయకులు”’ షేక్ షరీఫ్”ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ మధిర నియోజకవర్గం యూత్ అధ్యక్షులు గణపరపు మురళి హాజరై వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి భౌతికంగా ప్రజలకు దూరమైనా వారి మనస్సులో చిరస్థాయిగా నిలిచి పోయారన్నారు. దీనికి ఆయన ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి గా అందించిన పాలనే నిదర్శనమని తెలిపారు. ఉచిత విద్యుత్,ఆరోగ్యశ్రీ ,108,ఫీజు రీయంబర్స్ మెంట్ వంటి పదాకాలతో ప్రజల మనస్సు చురగొన్నారన్నారు. దీనిలో భాగంగా రాజన్న సంక్షేమ పాలన అందించేందుకు ,వై ఎస్ ఆర్ ఆశయ సాధనకు ఆయన కుమార్తె వై ఎస్ ఆర్ టి పి ని స్థాపించారని ప్రజలు షర్మిలమ్మ ను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ మోలాలి, షేక్ నబిషా, రామారావు, ముజుబుల్, యూత్ నాయకులు బోయిన గోపి. బాజీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఖబర్దార్ స్వార్థ రాజకీయ నాయకులారా..!



శంకరపట్నం జూలై 08 ప్రజాపాలన రిపోర్టర్: కరీంనగర్ జెడ్పి చైర్ పర్సన్ కనుమల్ల విజయపై ఇటీవల కొంతమంది జడ్పీటీసీలు అవిశ్వాస తీర్మానం ప్రకటించడానికి వ్యతిరేకిస్తూ శంకరపట్నం మండల కేంద్రంలో మాల మహానాడు మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు మండల అధ్యక్షుడు కత్తెరమల్ల కిష్టస్వామి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన ఓ మహిళ గ్రామస్థాయి నుండి అంచలంచెలుగా ఎదుగుతూ పార్టీకి ఎంత నమ్మకంగా ఉంటూ జడ్పీ చైర్ పర్సన్ స్థాయిలో ఓ మహిళ ఉండడాన్ని ఓర్వలేక కొంతమంది స్వార్థ రాజకీయాల కోసం సొంత పార్టీకి చెందిన జెడ్పిటిసిలు ఆమెపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని చూస్తు ఆమెపై లేనిపోని అబండాలు వేస్తూ పదవి నుంచి తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ఈ చర్యను మానుకోకపోతే మాలలంతా ఏకమై మా సత్తా ఏమిటో చూపిస్తామని మాల మహానాడు మండలాధ్యక్షుడు కత్తెరమళ్ళ కిష్ట స్వామి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల నాయకులు గరిగే ప్రభాకర్, బూర్ల మొగిలి, బక్కి రాజేంద్రప్రసాద్, గోదరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మోటమర్రి గ్రామంలో మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు




బోనకల్, జూలై 08 ప్రజాపాలన ప్రతినిధి:మాజీ సిఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలు శనివారం మోటమర్రి గ్రామ కాంగ్రెస్ పార్టీతో పాటు పలు గ్రామాల్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులూ వైఎస్ఆర్ విగ్రహాలకి నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా నాయకులు రాజశేఖర్ రెడ్డి పథకాలైన రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, ఉచిత విద్యుత్తు, పావలా వడ్డీ రుణాలు వంటి సంక్షేమ పథకాలను గుర్తు చేసుకుంటూ వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టిమోదు ఆదినారాయణ,వంగాల నాగేశ్వరరావు,కన్నేపోగు రామరావు,పాముల సుబ్బారావు, మందా బాబు,బలంత ఈశ్రాయేలు తదితరులు పాల్గొన్నారు.

## మండలం లో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**ఘనంగా నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు**



బోనకల్ జూలై 8 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో దివంగత నేత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ఘనంగా నిర్వహించారు. దివంగత నేత మాజీ సిఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలు శనివారం బోనకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీతో పాటు పలు గ్రామాల్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులూ వైఎస్ఆర్ విగ్రహాలకి నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా నాయకులు రాజశేఖర్ రెడ్డి పథకాలైన రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, ఉచిత విద్యుత్, పావలా వడ్డీ రుణాలు వంటి సంక్షేమ పథకాలను గుర్తు చేసుకుంటూ వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఈ సందర్భంగా పి సి సి నెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్ మాట్లాడుతూ మహానాయకుడు రాజశేఖర రెడ్డి తెలుగు ప్రజల కోసం అహర్నిశలు శ్రమించారని, అనేక సంక్షేమ పథకాలను పేదలకు అందుబాటులోకి తీసుకువచ్చారని అన్నారు. రాజశేఖర రెడ్డి స్వతహాగా వైద్యులు కావడంతో విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించారని,108 వంటి అద్భుతాన్ని ఆవిష్కరించారని అన్నారు. అలాగే అన్నదాతల కష్టాన్ని గుర్తించి, వారికి సేవలు అందిస్తూ రైతు పక్షపాతి అయ్యారని అన్నారు. అదే భాట లో మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క నడుస్తున్నారని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, పీసీసీ అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, యూత్ అధ్యక్షులు భద్రు నాయక్, బోనకల్ సర్పంచ్ సైదా నాయక్, బండి వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు అధ్యక్షులు ఎస్.కె మౌలాలి, ఇరుగు జానేస్, మర్రి ప్రేమ్ కుమార్, యూత్ నాయకులు మంద నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

ఆదివారం 09, జులై 2023

# మరో మహానగరాన్ని భరించగలమా?

ఒక వందేళ్ళ క్రితం తీవ్రమైన తుఫానుతో గండిపేట చెరువు నిండి హైదరాబాద్ నగరమంతా జలమయం అయ్యింది. ఈ ప్రవాహాన్ని కట్టడి చేసేందుకు నిజాం రెండు ప్రాజెక్టులను నిర్మించాలనుకున్నాడు. ఈ నిర్మాణాన్ని సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు అప్పగించారు. ఆయన 1908 నుంచి 1927 వరకు పూర్తి చేసి దీని ద్వారా హైదరాబాదు నగరవాసులకు పది లక్షల మందికి తాగు నీరు, కొంత వ్యవసాయానికి నీరు అందేలా చేసాడు. 'డబ్బు ఖర్చవుతోంది, ఎంతోకొంత నీటిపన్ను వసూలు చేద్దాం' అని ఓ సహచరుడు సలహా ఇస్తే, 'భగవాన్ కా పానీపే టాక్స్ దాలేంగేతో లోగ్ అప్నే మూ పే తూకేంగే' అన్నారు నిజాం. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌ల నీటి సామర్థ్యం ఏడు టీఎంసీలు. వీటి రక్షణకోసం ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం 1996 మార్చి 8న జారీ చేసిన జీవో 111 ప్రకారం హైదరాబాద్ జంట జలాశయాలకు పది కిలోమీటర్ల లోపు ఎలాంటి పరిశ్రమలు స్థాపించరాదు. తెలంగాణ ప్రభుత్వం జీవో 111 ఉపసంహరించుకున్నట్లు ప్రకటించి ఆ ప్రాంత ప్రజలకు భూమిని అమ్ముకోవచ్చనే ఆశను కలిగించింది. కానీ పర్యావరణ వేత్తలు, ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు ఆ నష్టాన్ని మరింత తీవ్రస్థాయిలో అంచనా వేసారు. జీవో 111 ఉపసంహరణ నిర్ణయం ఆచరణలోకి వస్తే, ఇకపై అన్ని అనుమతులు నిమిషాల్లో దొరుకుతాయి. రియలెస్టేట్ రంగం కోట్లకు పడగలెత్తుతుంది. నిరుపేదలకు సొంత ఇంటి కల కలగానే మిగిలిపోతుంది. రాజకీయ నాయకుల అండదండలు కలిగిన రియలెస్టేట్ రంగం వారు బాగుపడతారు. వ్యవసాయమే తప్ప ఏ పనీ రాని కుటుంబాలు, పౌర సమాజం, అన్‌స్కిల్డ్ యువత కుదేలవుతుంది. నగరంలోని ఎనభై అయిదు శాతం భూమి సంపన్న వర్గాల చేతిలో ఉంది, పదిహేను శాతం భూమి మాత్రమే గ్రామస్థుల దగ్గర ఉంది. భూముల రేటులో పెరుగుదల ఇంకో అయిదు శాతం మందిని భూములు అమ్ముకునేలా ప్రోత్సహిస్తుంది. ఇటీవల కొంతమంది హక్కుల కార్యకర్తలు కొన్ని గ్రామాలు తిరిగి ప్రజలతో మాట్లాడినప్పుడు ఎవరి దగ్గరా మూడు నుంచి నాలుగు ఎకరాలకు మించి భూమి లేదు. 'మాకు ఎక్కువ భూమి లేదు. కాబట్టి ఈ జీవో రద్దు వల్ల మాకేంటి లాభం? భూమి ఉండి ఉంటే అమ్ముకొని ఓ బంగ్లా కట్టుకునే వాళ్ళం, పిల్లల పెళ్ళిళ్ళు చేసే వాళ్ళం' అన్నది ఈ గ్రామస్థుల మాట. ఈ ప్రాంతంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు భూములే లేవు కాబట్టి జీవో రద్దు అయినా కాకున్నా వారికి పెద్ద తేడా లేదు. హైదరాబాదులో ఉన్న రాజకీయ నాయకులు, రియలెస్టేట్ వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు ఎకరాల కొద్దీ భూములను కొని, కాంపౌండ్ వాల్స్ కట్టి పెద్ద గేట్లతో తమ పేర్లు రాసుకున్నారు. జీవో రద్దు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చింది కూడా వీళ్ళే. ఈ జీవో రద్దు వీరికి బంగారమే పండిస్తుంది. ఉజ్జాయింపుగా ఇప్పుడున్న జీహెచ్ఎంసీ పరిధి ఒక లక్ష డెబ్బైవేల ఎకరాలు ఉన్నది. రద్దు నిర్ణయంతో మన మహా నగరానికి దాదాపు సమానమైన మరో మహా నగరం అదనంగా వచ్చి చేరుతుంది. ఇంత పెద్ద జన సమూహం ఉన్నచోట వాతావరణ సమతుల్యత దెబ్బతినడమే కాకుండా, కాలుష్యం పెరుగుతుంది. పచ్చదనం, పరిశుభ్రత, తాగునీరు, సాగు నీరు, మురుగు నీటి నిర్వహణ ప్రశ్నార్థకమే. ఇంత పెద్ద నగరానికి పాలు, పండ్లు, కూరగాయలు, రోజువారీ దిన సరుకులు ఎక్కడ నుంచి సరఫరా అవుతాయన్న దానికి సమాధానం లేదు. భూగర్భ జలాలు అడుగంటి పోతాయి. అంతా కాంక్రీటుమయం. నీటిని భూమి పీల్చుకోలేదు. వర్షపు నీరు వృథాగా పారుతుంది. అసలు అంత పెద్ద నగరంలో అత్యధిక వర్షం కురిస్తే ఎక్కడకు చేరుతుంది? వరదలు వస్తే నీటిని ఎలా ఆపుతారు? నీరు ఎక్కడ నుంచి వెళుతుంది? కొద్ది సంవత్సరాలలోనే జంట జలాశయాలు కలుషితమవుతాయి. హైదరాబాద్ నగరానికి ఇప్పుడిస్తున్న నీరు భవిష్యత్తులో ఇవ్వడం కుదరదు. అదనంగా వచ్చే నగరంతో కలిసి ఇంకా అతి పెద్ద నగరంగా మారిన ప్రజలకు నీరు ఎలా అందిస్తారు? ఒక అంచనా ప్రకారం 2050 నాటికి ఇప్పుడున్న జీహెచ్ఎంసీకి డెబ్బై రెండు టీఎంసీల నీరు కావాలి. అదనంగా మరో మహా నగరం వస్తే నీరు ఎలా? ప్రస్తుతం పిట్ట కథలు చెప్పి తప్పించుకోవచ్చు కానీ ముందు తరాల గురించి కూడా ఆలోచించాలి కదా. బాధ్యత గల పౌర సమాజంగా మన దృష్టి కోణం జంట జలాశయాలను కాపాడుకునేలా ఉండాలి. నగరవాసులకు ఆరోగ్యం కోసమైనా పర్యావరణాన్ని, జీవవైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. 111 జీవో యథాతథంగా కొనసాగేలా పర్యావరణవేత్తలు, ప్రజాసంఘాలు, హక్కుల సంఘాలు కృషిచేయాలి. ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేయాలి. కాని పక్షంలో రాబోయే తరాలు మనల్ని క్షమించవు.

# ఫార్మా పరిశ్రమలు మృత్యు కుహరాలు!

ప్రాణాధార మందులు తయారుచేసే ఫార్మా పరిశ్రమలు...అక్కడ పనిచేసే ఉద్యోగులు, కార్మికుల ప్రాణాలను తోడేసే మృత్యు కుహరాలుగా మారడం దారుణం. యాజమాన్యాల తప్పిదాలు, తనిఖీలు నిర్వహించి ఎప్పటికప్పుడు సమీక్షించాల్సిన పలు విభాగాల అధికార యంత్రాంగం వైఫల్యాలు విలువైన ప్రాణాలను బలిగొంటున్నాయి. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్ లోని సాహితీ ఫార్మా ల్యాబ్‌లో చోటుచేసుకున్న తాజా ప్రమాదం ఆరుగురిని బలిగొనడం, మరికొందరు తీవ్రంగా గాయపడటం, మంటలను అదుపుచేసే క్రమంలో అగ్నిమాపక సిబ్బంది ముగ్గురు తీవ్రంగా గాయపడడం బాధాకరం.

**రక్షణ లేని జీవితాలు**

యాజమాన్యాల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ఉద్యోగులు, కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు. ముఖ్యంగా ప్రమాదాలకు అధిక కారణంగా నిలిచే రియాక్టర్లు బాంబుల్లా పేలుతున్నాయి. ఇక్కడ నిపుణులైన కార్మికులు పనులు చేయాల్సి ఉండగా కనీస అవగాహన లేని టెంపరరీ, కాంట్రాక్ట్ కార్మికుల చేత పనులు చేయిస్తున్నారు. వారు రియాక్టర్ల ఒత్తిడిని సరైన సమయంలో గుర్తించకపోవడం, కెమికల్ రియాక్షన్‌ను నివారించడంలో విఫలం కావడంతో పేలుళ్ల జరుగుతున్నాయి. పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగిన వెంటనే చికిత్స కోసం తరలించేందుకు అంబులెన్స్ లాంటి వాహన సౌకర్యాలు లేక నగరానికి చేరే లోపు మరణించిన ఘటనలు కోకొల్లలు. స్థానికంగా విధులు నిర్వహించే వారిలో అధికంగా స్థానికేతరులే ఉండడంతో వారి తరపున పరిశ్రమల యాజమాన్యాలపై పోరాటం చేసేవారు లేక కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారు.

అనకాపల్లి జిల్లా పరిధిలోనే 2019 నుండి 2023 జులై వరకు జరిగిన 44 ప్రమాదాల్లో 17 మంది మరణించగా, 53 మందికి పైగా క్షతగాత్రులయ్యారు. ఇవన్నీ అధికారికంగా నమోదైన కేసులు కాగా



బయటకురాని సంఘటనలు అనేకం ఉంటాయి. అచ్యుతాపురం సెజ్‌లో బ్రాండిక్స్ సీడ్స్ విభాగంలో 2022 జూన్ 3న, ఆగస్టు 2న విషవాయువు లీకై 500 మందికి పైగా మహిళా కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ప్రమాదంపై కమిటీ ఇచ్చిన నివేదికను బయటపెట్టలేదు. ఈ ఘటనను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) సుమోటాగా తీసుకొని కార్మికులకు లక్ష రూపాయలు పరిహారం ఇవ్వాలని వెల్లడించింది. దీనిని కూడా ఆ కంపెనీ యాజమాన్యం అమలు చేయడానికి నేటికీ మీనవేషాలు లెక్కిస్తోంది. తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి పనిచేస్తున్న కార్మికులకు రక్షణ కల్పించాల్సిన యాజమాన్యాలు తమ లాభాల కోసం వెంపర్లాడడం కార్మిక ద్రోహం.

పర్యవేక్షణకు నోచుకోని డిపార్టుమెంట్లు పరిశ్రమల్లో ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఫైర్ డిపార్ట్‌మెంట్, బాయిలర్ ఇన్‌స్పెక్టర్ సంయుక్తంగా తనిఖీలు చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు నివేదికలను రూపొందించి, అందుకనుగుణంగా చర్యలు చేపట్టాలి. ప్రమాదాలు జరిగినప్పుడు హడావిడి చేయడం మినహాయిస్తే ప్రమాద కారణాలపై నివేదికలను విడుదల చేసిన పరిస్థితి కూడా లేదు. దీంతో కార్మికుల రక్షణ, కార్మిక చట్టాలు, హక్కులు, పరిశ్రమల్లో సేఫ్టీ అంశాలు, పరికరాలపై నిత్యం తనిఖీలు చేయడం వట్టి మాటగానే మారింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరిట ప్రభుత్వ శాఖల నుండి జరగవలసిన తనిఖీలు దాదాపుగా నిలిపివేశారు. దాంతో కంపెనీల ఇష్టారాజ్యంగా ఉంది. ఫార్మా పరిశ్రమల్లో వినియోగించే హానికరమైన రసాయనాలపై ఇక్కడ పనిచేస్తున్న సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించడం, రక్షణ పరికరాలు సమకూర్చడం తదితర చర్యలన్నింటినీ పరిశ్రమలు గాలికొదిలేశాయి. పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థ రసాయనాలను శుద్ధి చేయడం, పర్యావరణ పరిరక్షణకు, వాతావరణంలో విష వాయువుల మోతాదును తగ్గించడానికి గ్రీన్ బెల్ట్‌ను ఏర్పాటు చేయడం, రహదారులను నిర్మించడం వంటివి ఎక్కడా కానరావడంలేదు.

**ప్రమాదాలు జరగుతున్నా అదే నిర్లక్ష్యం**

ప్రమాదాలు జరిగిన వెంటనే మంత్రులు, ప్రజా ప్రతినిధులు రావడం, కంపెనీల్లో భద్రతా చర్యలు చేపడుతున్నామని ప్రకటించడం ఆనవాయితీగా మారింది. గతంలో సెజ్‌లో జరిగిన ప్రమాదాలపై కమిటీలు వేసి, విచారణ జరిపించిన వైసిపి ప్రభుత్వం ఇంతవరకు ఆ నివేదికలను బయటపెట్టలేదు. కర్మాగారాల్లో భద్రతా చర్యలపై తనిఖీలు చేయాల్సిన పరిశ్రమలు, అగ్నిమాపక, కాలుష్య నియంత్రణ మండలి, తదితర శాఖల అధికారులు యాజమాన్యాలు ఇచ్చే ముడుపులు తీసుకుని 'అంతా బాగానే ఉంది' అని సర్టిఫికెట్ ఇచ్చేస్తున్నారు.

అధికారులు ఏడాదికి రెండుసార్లు ప్రతి కంపెనీ, పరిశ్రమలో భద్రతా ఏర్పాట్లు తనిఖీలు చేసి, లోపాలను సరిచేయించాలి. కానీ జిల్లాలోని పరిశ్రమల్లో ఈ విధంగా తనిఖీలు చేస్తున్న దాఖలాలు లేవనే చెప్పాలి. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి ఫార్మా కంపెనీల్లో ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టి... ఉద్యోగులు, కార్మికుల ప్రాణాలు కాపాడాలి.

# అంతర్ధానమవుతున్న మాతృభాషలు

మనిషి తన తల్లికి ఎంత దగ్గరగా ఉంటాడో మాతృభాషకు కూడా అంత దగ్గరగా ఉంటాడు. పిల్లవాడు, తన భాషా సామర్థ్యాన్ని తల్లి నుండి నేర్చుకుంటాడు. ఏ తల్లీ కూడా అప్పుడే పుట్టిన పిల్లాడికి ఎలాంటి వ్యాకరణ నిబంధనల్ని బోధించదు. అయినా, తన తల్లి పెదాల కదలికలు, ఆమె అభినయాలను గమనించడం ద్వారా, ఆమె మాటల ధ్వని, ఆ మాటల కూర్పును గ్రహించడం ద్వారా ఆ పిల్లాడు అంత సంక్లిష్టమైన నిబంధనల్ని వంటబట్టించుకుంటాడు. పిల్లలు భాషలను పాఠశాలలో నేర్చుకుంటారనే ఒక విస్తృతమైన తప్పుడు అభిప్రాయం ఉంది. అది మాతృభాషేతర భాషల విషయంలో వాస్తవం కావచ్చు. ద్వితీయ, తృతీయ లేక ఇతర భాషల్ని వ్యాకరణం, అనువాదం ద్వారా నేర్చుకోవాల్సి ఉంటుంది. కానీ పిల్లవాడు మూడు సంవత్సరాల వయసొచ్చే సమయానికి మాతృభాష లోని దాదాపు అన్ని సంక్లిష్టతలను నేర్చుకోవడానికి అనుగుణంగా మెదడు నిర్మితమై ఉంటుంది. లేఖనం (రాత) అనేది వేరే అంశం. కొన్ని లక్షల సంవత్సరాల మానవ జాతి చరిత్రలో, లేఖనం అనేది ఏడు వేల సంవత్సరాల క్రితమే వ్యక్తీకరణకు, సమాచారాన్ని అందించే, జ్ఞాపకాలను నిల్వ చేసే సాధనంగా మారింది. భాష అంటే ప్రాథమికంగా మాట్లాడటం. లేఖనం ద్వారా తరాల మధ్య సుదీర్ఘ కాలంపాటు భాషాపరమైన సంబంధ బాంధవ్యాలకు అవకాశం ఇవ్వడం భాషకుండే అదనపు లక్షణం.

నా బాల్యంలో గ్రామీణ ప్రాంతాల్లో మాతృభాష కాని ఇతర అనేక భాషలను వారాంతపు సంతల్లో జన సమూహాలు మాట్లాడడం స్వయంగా విన్నాను. అప్పట్లో రేడియో అనేది మా గ్రామంలో ఓ కొత్త యంత్ర పరికరం. ఇంట్లోకి కొత్త రేడియో సెట్ రావడంతో నేను ఎంతో ఆసక్తిగా స్టేషన్లను కదిలిస్తుండేవాడ్ని. వారాంతపు సంతల్లో వినని అనేక భాషల్ని రేడియోలో విన్నాను. దీంతో అసలు ఈ ప్రపంచంలో ఇంకా ఎన్ని భాషలు ఉన్నాయో తెలుసుకోవాలనే ఆసక్తి నాలో పెరిగింది.

1970లో ఒక విశ్వవిద్యాలయం విద్యార్థిగా భారతీయ భాషలపై జనగణనకు సంబంధించిన చిన్న పుస్తకాన్ని చూశాను. దానిలో 109 భాషల జాబితా ఉంది. ఆ జాబితాలో చివరన "అన్ని ఇతర భాషలు" అని ఉంది. అంటే 108 భాషల కన్నా ఎక్కువ భాషలు ఉన్నాయనే దానికి ఇదొక సూచిక. ఇంతకన్నా ముందుగా జనాభా లెక్కల్లో మరికొన్ని వివరాలు తెలుసుకోవాలనే ఉద్దేశంతో యూనివర్సిటీ లైబ్రరీలో 1961 జనాభా గణాంకాల కోసం వెతికాను. ఆ గణాంకాలలో నేను దిమ్మతిరిగే విషయాలను గమనించాను. ఆ జాబితాలో 1652 భాషల్ని తమ మాతృభాషగా భారతీయులు పేర్కొన్నారు. పైన ఉదాహరించిన భాషల గణాంకాలకు సంబంధించి రెండు రకాల సంఖ్యల్ని పోల్చితే 10 సంవత్సరాల కాలంలో (అంటే 1961-1971 మధ్య కాలంలో) భారతదేశం మొత్తం 1544 భాషల్ని కోల్పోయింది.

భాషా గణనను మామూలు అంక గణితం ద్వారా విభజించలేం. దానికి శిక్షణ పొందిన భాషా పండితుల పరిశీలన అవసరం ఉంటుంది. అందువలన భారతీయ జనగణన రిజిస్ట్రార్ దగ్గర పని చేస్తున్న భాషా పండితులు, విద్యావిషయక నిష్ణాతుల సాహిత్యంలో నమోదుచేయబడిన మాతృభాషల పేర్లు (జనాభా లెక్కల సమయంలో ప్రజలు చెప్పినవి) ఏమైనా ఉన్నాయేమోనని అందుబాటులో ఉన్న గ్రంథాలయాలలో అధ్యయనం చేయాల్సి ఉంటుంది. దీనికి ఖచ్చితంగా సమయం తీసుకుంటుంది. అందువల్ల సాధారణంగా భాషకు సంబంధించిన గణాంకాలను చివరగా ప్రకటిస్తారు.

1971 భాషా గణనకు, భాషా గణాంకాల ప్రకటన మధ్య కాలంలో బంగ్లాదేశ్ యుద్ధం జరిగింది. తరువాత కాలంలో బంగ్లాదేశ్‌గా మారిన తూర్పు పాకిస్తాన్, పశ్చిమ పాకిస్తాన్ నుండి భాషా సమస్య పైనే విభజనను కోరింది. భారత ప్రభుత్వం భాషా వైవిధ్యం గురించి ఆందోళన చెంది, భాషల సంఖ్యను తగ్గించే మార్గాలను వెతికే నిర్ణయం చేసి వున్నట్లైతే, అది సహజమేనని భావించాలి. అందుకుగాను ప్రభుత్వం "పది వేల (భాషను మాట్లాడే వారి సంఖ్య) సంఖ్య" పరిమితిని విధించింది. ఈ సంఖ్యా పరిమితికి ఎలాంటి శాస్త్రీయమైన పునాది లేదు. ఒక భాషను భాషగా పరిగణించాలంటే ఆ భాషను మాట్లాడేవారు కేవలం ఇద్దరుంటే చాలు. 1970 ప్రాంతంలో 1544 "మాతృభాషలు" ఆకస్మికంగా మౌనం వహించాయా? కచ్చితంగా కాదు. అవి కొద్ది జనాభా ఉన్న భౌగోళిక ప్రాంతాల్లో కొనసాగాయి.

ప్రభుత్వం కృత్రిమంగా విధించిన సీలింగ్ కారణంగా వాస్తవానికి ఎన్ని భాషలు అంతర్ధానయ్యాయో తెలుసుకోవాలంటే 1971 జనగణనను 2011 జనగణనతో పోల్చి చూడాలి. ప్రజలు తమ మాతృభాషగా పేర్కొన్న భాషల్ని లెక్కించడానికి అదే జనగణన పద్ధతిని అనుసరించగా భారతదేశంలో ప్రజలు 1369 భాషలను మాట్లాడుతున్నట్లు 2011 జనగణన నిర్ధారించింది. రెండు సంఖ్యలను పోల్చి చూడడం ద్వారా 1961 నుండి 2011 వరకు...అంటే 50 సంవత్సరాల్లో (1,652-1,369=283) 283 భాషలు అంతరించి పొయ్యాయనే నిర్ధారణకు ఎవరైనా రావచ్చు. అంటే సంవత్సరానికి సగటున నాలుగు లేక ఐదు భాషలు లేదా ప్రతీ రెండు లేక మూడు నెలలకొక భాష అంతరించినట్టు అర్థం చేసుకోవాలి. గతంలో ఓ వెయ్యి సంవత్సరాల పాటు "అంతర్ధానమైన" భాషలు ఉనికిలో ఉన్నాయనే విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటే, భారత దేశంలో భాషల అంతర్ధాన రేటు గుండెలు అదిరిపోయే విధంగా ఉంది. జనగణన "మాతృభాషలనే" మాటను ఉపయోగించినప్పుడు, వాటిలో చిన్న లేదా అల్ప సంఖ్యాక భాషలు మాత్రమే కాక అధిక సంఖ్యాక భాషలు కూడా ఉన్నాయనే విషయం ఎవరికైనా అంత తేలిగ్గా స్ఫురణకు వస్తుందనుకోలేం.

భారతదేశ ప్రజలు మాట్లాడిన వివిధ భాషల వివరాలు దశాబ్దాల వారీగా చూస్తే, 1961లో బంగ్లా మాట్లాడేవారు మొత్తం జనాభాలో 8.17 శాతం ఉండగా అర్ధ శతాబ్దం తరువాత వారి సంఖ్య 8.03 శాతానికి తగ్గింది. మొత్తం జనాభాలో మరాఠీ భాష మాట్లాడేవారి సంఖ్య 7.62 శాతం నుండి 6.86 శాతానికి, తెలుగు మాట్లాడేవారు 8.16 శాతం నుండి 6.70 కి, తమిళం మాట్లాడే వారి సంఖ్య మరీ దారుణంగా 6.88 శాతం నుండి 5.70 శాతానికి దిగజారింది. వాస్తవానికి హిందీ భాష తరువాత ఎక్కువగా మాట్లాడే మొదటి ఎనిమిది భాషలు-బంగ్లా, మరాఠీ, తెలుగు, తమిళం, గుజరాతీ, ఉర్దూ, కన్నడం, ఒడియా మొత్తం జనాభాలో 2011 జనగణన ప్రకారం 42.37 శాతం కాగా హిందీ ఒక్కటే 43.63 శాతంగా నమోదైంది. హిందీ మాట్లాడేవారి సంఖ్య ఎప్పుడూ పెరుగుతూనే ఉంది. 1961లో 36.99 శాతంగా నమోదైన హిందీ మాట్లాడే వారి సంఖ్య 2011 నాటికి మొత్తం జనాభాలో 43.63 శాతానికి పెరిగింది. హిందీ, సంస్కృతం, గుజరాతీ భాషలను మినహాయిస్తే మిగిలిన గుర్తించబడిన అన్ని భాషల అంతర్ధానం కొనసాగుతూనే ఉందని 2011 జనగణన తెలియజేస్తుంది. 1961లో సంస్కృత భాషను మాతృభాషగా పేర్కొన్న వారి సంఖ్య 2,212 మంది కాగా 2011 లెక్కల్లో ఆ సంఖ్య 11 రెట్లు పెరిగింది. అంటే ఆ సంఖ్య 24,821కి పెరిగింది. 2011లో జరిగిన భాషా గణన వివరాలను 2018లో ప్రకటించారు.

తమిళ భాష ప్రపంచంలోనే అత్యంత పురాతన జీవభాషగా ఉంది. కన్నడం, మరాఠీ భాషలు సుమారు రెండు వేల సంవత్సరాలుగా, మలయాళం, బంగ్లా, ఒడియా భాషలు కూడా దాదాపు 1000 సంవత్సరాలుగా జీవభాషలుగా ఉంటున్నాయి. సంస్కృతం దాదాపు వెయ్యి సంవత్సరాలకు పైగా జీవభాషగా లేకుండా నిలిచిపోయింది. దీనికి భిన్నంగా 17వ శతాబ్దంలో భారతదేశానికి వచ్చిన ఇంగ్లీష్ భాష అందరి అంగీకారం పొందింది. దీనిని మాట్లాడే వారి సంఖ్య జనగణనలో 2,59,878గా చూపబడింది. ఇంగ్లీష్ దినపత్రికల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. భారతదేశంలో ఏడు లక్షల గ్రామాల్లో, రెండు వేల నగరాలు, పట్టణాల్లో ఇంగ్లీష్ మాధ్యమ పాఠశాలలు నిర్వహించబడుతున్నాయి. ఇంగ్లీష్ టీవీ ఛానళ్ల రేటింగ్ పాయింట్లు కూడా పెరిగిపోతున్నాయి. అసలు ఇంగ్లీష్ మాట్లాడే వారి సంఖ్య (సంస్కృతం మాట్లాడే వారి సంఖ్యకు భిన్నంగా) పెరుగుతుండడం నిజమే అని తెలుస్తుంది.

విచారకరమైన నిర్ధారణ ఏమంటే భారతీయులు మాట్లాడే అల్ప సంఖ్యాక, అధిక సంఖ్యాక భాషలన్నీ (హిందూత్వ భావజాలాన్ని అనుసరించేవారు ఇష్టపడే భాషలను మినహాయిస్తే) నేడు వాటి ఉనికికి సంబంధించిన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. మన రాజ్యాంగంలో పేర్కొన్నట్లుగా బహు భాషలు మాట్లాడే వివిధ రాష్ట్రాల సమాఖ్యగా ఉన్న భారత దేశానికి ఇది మంచిది కాదు.

## భారత్‌ని భయపెడుతున్న ఎల్‌నినో,

ముంబై, జూలై 8, :పసిఫిక్ మహా సముద్రంలో ఎల్‌నినో ఎఫెక్ట్ మొదలైనట్టు ప్రపంచ వాతావరణ సంస్థ వెల్లడించింది. ఏడేళ్ల తరవాత ఈ స్థాయిలో ప్రభావం కనిపించడం ఇదే తొలిసారి. ఈ ఎఫెక్ట్‌తో ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఉష్ణోగ్రతలు అధికమయ్యే ప్రమాదముంది. ఈ ఏడాదిలో వచ్చే ఆర్నెల్ల పాటు ఈ ఇంపాక్ట్ కొనసాగుతుందని చిటూ స్పష్టం చేసింది. ఈ నోటిఫికేషన్‌తో అంతర్జాతీయంగా ఉన్న వాతావరణ నిపుణులు అలెర్ట్ అయ్యారు. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశముందని హెచ్చరించారు. చిటూ ఇచ్చిన హెచ్చరికల ఆధారంగా అన్ని దేశాలూ అప్రమత్తం అవ్వాలని, వాతావరణ మార్పులకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆరోగ్యంపై ప్రభావం చూపించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సాధారణంగా ప్రతి 2-7 ఏళ్లకు ఎల్‌నినో ప్రభావం కనిపిస్తూ ఉంటుంది. దాదాపు 9-12 నెలల పాటు ఆ ప్రభావం కొనసాగుతుంది. వాతావరణ మార్పుల కారణంగా ఇదంతా సహజమే అయినా...ఈ సారి ఈ ప్రభావం మరీ తీవ్రంగా ఉండనుంది. వచ్చే ఐదేళ్లలో చరిత్రలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నాయని చిటూ అంచనా వేసింది. 2016లో ఎల్ నినో చూపించిన ప్రభావం కన్నా ఇది ఎక్కువగా ఉంటుందని తెలిపింది. 2023-27 మధ్య కాలంలో ప్రస్తుతం ఉన్న ఉష్ణోగ్రతల కన్నా కనీసం 1.5 డిగ్రీల మేర అధికంగా నమోదయ్యే అవకాశాలున్నాయి. ఆ తరవాత కూడా ఇవే టెంపరేచర్స్ కొనసాగుతుండొచ్చని చిటూ సైంటిస్ట్‌లు చెబుతున్నారు. చిటూ లెక్కల ప్రకారం...2016లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సౌత్ అమెరికా, సౌతర్న్ యూఎస్, మధ్య ఆసియా ప్రాంతాల్లో ఎన్ నినో ప్రభావం కనిపించనుంది. ఆస్ట్రేలియా, ఇండోనేషియాతో పాటు దక్షిణాసియా, మధ్య అమెరికా, దక్షిణ అమెరికా ప్రాంతాల్లో కరవు సంభవించే ప్రమాదముంది. ఇండియాపై కూడా దీని ఇంపాక్ట్ గట్టిగానే ఉండేలా ఉంది. ఇప్పటికే నైరుతి రుతు పవనాలు ఆలస్యం కాగా...ఎల్‌నినో కారణంగా వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశముందని అంచనా వేస్తున్నారు. కరవు సంభవించే దేశాల లిస్ట్‌లో భారత్ కూడా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఇందుకు ఓ కారణముంది. ఎల్‌నినో ప్రభావం వల్ల సముద్రాలు వేడెక్కుతాయి. ఫలితంగా...నైరుతి రుతు పవనాల కదలిక కాస్త తగ్గిపోతుంది. అది నేరుగా వర్షపాతంపై ప్రభావం చూపిస్తుంది. వర్షాలు సరిగ్గా కురవక పంటల దిగుబడి తగ్గిపోతుంది. ఇటీవల భారీ వర్షాలు కురిసి కూరగాయల సాగు తీవ్రంగా దెబ్బతింది. ధరలు ఆకాశాన్నంటాయి. ఇక రానున్న రోజుల్లో కరవు వచ్చినా...ఇదే పరిస్థితి తలెత్తుతుంది. మరి కొన్ని రోజుల పాటు కూరగాయల ధరలు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2001-20 మధ్య కాలంలో దాదాపు నాలుగు సార్లు ఎల్‌నినో కారణంగా కరవు సంభవించింది. ఆయా సంవత్సరాల్లో పంట దిగుబడి తగ్గిపోయింది. ద్రవ్యోల్బణం పెరిగింది. మళ్లీ అలాంటి పరిస్థితులే తలెత్తే ప్రమాదముందని ప్రపంచ వాతావరణ సంస్థ హెచ్చరిస్తోంది. దీన్ని ఎదుర్కొనేందుకు అన్ని దేశాలూ సిద్ధంగా ఉండాలని సూచించింది.

# తెలంగాణకు అన్యాయం చేసిన మోడీని తన్ని తరమడం ఖాయం: కెటిఆర్..

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రజలకు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ చేసిన ఒక్కటంటే ఒక్క మంచి పని అయినా చెబితే బాగుండేదన్నారు. గత తొమ్మిది సంవత్సరాలలో అడుగడుగునా తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని, భారతీయ జనతా పార్టీ అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిని గుర్తుంచుకొని, రానున్న ఎన్నికల్లో కచ్చితంగా ఆ పార్టీని తెలంగాణ నుంచి ప్రజలు తన్ని తరిమేస్తారని కేటీఆర్ కుండబద్దలు కొట్టారు. 45 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్ష, డిమాండ్ అయిన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ స్థానంలో రైల్వే రిపేర్ షాప్ పేరుతో ప్రధానమంత్రి తెలంగాణ ప్రాంతానికి ఏదో గొప్ప మేలు చేసినట్లు చెప్పడం తెలంగాణ ప్రజలను అవమానించడమే అని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ప్రజలు అడుగుతున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీని పట్టించుకోకుండా తన సొంత రాష్ట్రానికి 20 వేల కోట్ల రూపాయల లోకోమోటివ్ ఫ్యాక్టరీని మోసపూరితంగా తరలించుకుపోయిన ప్రధానమంత్రి మోడీ సబ్ కా సాత్ , సబ్ కా వికాస్ అనే నినాదం.. గుజరాత్ కా సాత్, గుజరాత్ కా వికాస్ గా మారి పోయిందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం గత తొమ్మిది సంవత్సరాలలో అడిగిన బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు, సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ పునః ప్రారంభం, తెలంగాణలోని జాతీయ రహదారి ప్రాజెక్టుల నుంచి మొదలుకొని, నూతన రైల్వే లైన్లు ఏర్పాటు, రైల్వే లైన్ల బలోపేతం వంటి అన్ని రకాల డిమాండ్లను పక్కన పెట్టిన ప్రధానమంత్రి తెలంగాణ పట్ల ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యాన్ని, వివక్షను రాష్ట్ర ప్రజలను గమనిస్తున్నారని, సరైన సమయంలో బీజేపీకి గుణపాఠం చెప్పడం ఖాయమని హెచ్చరించారు. దేశానికి గోల్డెన్ పీరియడ్ వచ్చిందని, యువత ఈ బంగారు కాలాన్ని వినియోగించుకోవాలన్న ప్రధానమంత్రి అసలు దేశంలోని యువత కోసం గత తొమ్మిది సంవత్సరాలలో చేసిన ఒక్కటంటే ఒక్క మంచి పని అయినా చెప్పి ఉంటే బాగుండేదని కేటీఆర్ అన్నారు. ఒకవైపు దేశంలో ఎన్నడూ లేనంత నిరుద్యోగం పెంచిన తన అసమర్థ పాలన పై ప్రశ్నిస్తే. పకోడీలు వేసుకోవడం కూడా ఉద్యోగమే అంటూ అవహేళన చేసిన ప్రధాన మంత్రి మోడీ యువత గురించి మాట్లాడడం విడ్డూరమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల 20 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తున్న విషయాన్ని దాచిపెట్టి, కేంద్ర ప్రభుత్వంలో దాదాపు 16 లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను నింపకుండా, ప్రభుత్వ రంగ సంస్థల్లోని ఉద్యోగాలను శాశ్వతంగా ప్రైవేటువరం చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ పైన మాట్లాడడం గురువింద సామెత కన్నా హీనంగా ఉందన్నారు. తెలంగాణ యువతకు లక్షలాది ఉద్యోగాలను అందించే అవకాశం ఉన్న ఐటిఐఆర్ ప్రాజెక్టును ప్రభుత్వంలోకి రాగానే రద్దు చేసిన ప్రధానమంత్రి మోడీ ఇక్కడి ఉన్నత విద్యావంతులకు చేసిన మోసాన్ని ఎన్నటికీ తెలంగాణ యువత మరిచిపోదన్నారు. రాష్ట్రంలోని యూనివర్సిటీల ఖాళీల గురించి మాట్లాడిన ప్రధాని, దేశంలోని సెంట్రల్ యూనివర్సిటీల ఖాళీలను ముందుగా భర్తీ చేయాలన్నారు. యూనివర్సిటీల ఖాళీల భర్తీ కోసం మా ప్రభుత్వ రూపొందించిన చట్టాన్ని, బిజెపి నాయకురాలు, ప్రస్తుత గవర్నర్ తమిళసై తొక్కిపెట్టిన విషయంలో ప్రధానమంత్రి స్పందించి ఉంటే బాగుండేదని సూచించారు. తెలంగాణ ప్రభుత్వ పాఠశాల విద్యా వ్యవస్థ గురించి అనత్యాలు మాట్లాడిన ప్రధానమంత్రికి, దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్క గురుకుల విద్యార్థి పైన 1,25,000 ఖర్చుతో అత్యున్నత ప్రమాణాల విద్య అందిస్తున్న ప్రభుత్వం మాదని గుర్తుంచుకుంటే మంచిదని కేటీఆర్ హితవు పలికారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాదిరిగా అనర్గళంగా అబద్ధాలు చెప్పాలంటే చాలా ధైర్యం కావాలని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న ప్రధానమంత్రి మాటలు ఏమయ్యాయో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వ్యవసాయ నల్ల చట్టాలు తీసుకువచ్చి, 700 రైతుల మరణాలకు కారణమైన ప్రధానమంత్రి ఈరోజు వ్యవసాయ రంగం గురించి మాట్లాడడం దుర్మార్గం అన్నారు. తెలంగాణ వ్యవసాయ రంగం అన్ని సూచీల్లోనూ ముఖ్యంగా, ఆహార ధాన్యాల ఉత్పత్తి నుంచి మొదలుకొని పెరిగిన విస్తీర్ణం, సాగునీటి విప్లవం, రైతు సంక్షేమ పథకాల వరకు ప్రతి అంశంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న విషయం ప్రధానమంత్రి మోడీ తెలుసుకుంటే మంచిది అని హితవు పలికారు. కార్పొరేట్ మిత్రులకు పన్నెండున్నర లక్షల కోట్ల రూపాయల రుణాలు మాఫీ చేసిన ప్రధానమంత్రి దేశంలోని రైతుల రుణాలన్నింటిని మాఫీ చేసే అవకాశం ఉన్నా, ఎందుకు ఇప్పటిదాకా ఆ దిశగా నిర్ణయం తీసుకోలేదో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆదివాసీ గిరిజనుల సంక్షేమం గురించి ప్రస్తావించిన ప్రధానమంత్రి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నప్పటికీ, పార్లమెంట్ సాక్షిగా దక్కిన గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు వ్యవహారాన్ని కేంద్రం తొక్కిపెట్టి వేలాదిమంది గిరిజన, ఆదివాసీ యువకుల ఉన్నత విద్య అవకాశాలను మోడీ ప్రభుత్వం దెబ్బతీసిన విషయం ప్రతి ఒక్క గిరిజన, ఆదివాసి బిడ్డకు తెలుసన్నారు. ప్రధానమంత్రి మోడీ కుటుంబ పాలన గురించి, అవినీతి గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించిన దానికంటే దారుణంగా ఉందన్నారు. బీజేపీలో అనేక రాష్ట్రాల్లోని నాయకుల కుటుంబ సభ్యులు, స్వయంగా తన క్యాబినెట్ లోని మంత్రుల వరకు వారసత్వ రాజకీయాల నుంచి వచ్చిన వారే అనే విషయాన్ని ప్రధానమంత్రి గుర్తుంచుకుంటే మంచిదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఒక కుటుంబంగా, తెలంగాణ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి, వారి సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతున్న తెలంగాణ కుటుంబ పార్టీ మాది అని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అవినీతి కార్యక్రమాలపైన కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలతో విచారణ చేపిస్తామంటూ ప్రధానమంత్రి అన్న మాటలపైన కేటీఆర్ స్పందించారు. కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలకు తాము భయపడే ప్రసక్తే లేదని, ఇలాంటి ఉడత ఊపులకు, పిట్ట బెదిరింపులతో కలవరపడే ప్రభుత్వం, నాయకత్వం మాది కాదని స్పష్టంచేశారు. తెలంగాణ అభివృద్ధికి, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం కోసం మహాయజ్ఞంలా కృషిచేస్తామని తెలిపారు.

## కృష్ణానదిపై ఐకానిక్ బ్రిడ్జి



హైదరాబాద్, జూలై 8, :ఎప్పటి నుంచో వేచి చూస్తున్న నిర్మాణానికి తాజాగా కేంద్ర సర్కారు ఆమోదించింది. ఇరు తెలుగు రాష్ట్రాలను కలిపి నిర్మించాలనుకున్న వంతెన నిర్మాణానికి కేంద్రం అనుమతించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య సోమశిల వద్ద కృష్ణా నదిపై తీగల వంతెన (ఐకానిక్ హైబ్రిడ్ కేబుల్ బ్రిడ్జి ) నిర్మాణానికి కేంద్రం ఆమోదముద్ర వేసింది. జాతీయ రహదారుల సంస్థ రూపొందించిన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్- డీపీఆర్ ను కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ తాజాగా ఆమోదం తెలిపింది. ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి నిర్మాణంతో పాటు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు రూ. 1,519.47 కోట్లు ఖర్చు చేయాలని కేంద్ర సర్కారు నిర్ణయం తీసుకుంది. బ్రిడ్జి నిర్మాణానికి రూ. 1,082.56 కోట్లు, పర్యాటక అభివృద్ధి పనులకు మరో రూ. 436.91 కోట్లు కేటాయిస్తూ నిర్ణయాన్ని ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర పరిధిలోని కల్వకుర్తి నుంచి సోమశిల వరకు మొత్తంగా 79.3 కిలో మీటర్ల మేర రెండు వరుసల రహదారి నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ. 886.69 కోట్లు కేటాయించింది. దీనిపై కాంట్రాక్టర్లతో రోడ్లు భవనాల శాఖ ఇప్పటికే ఒప్పందం చేసుకుంది. ఈ ఐకానిక్ హైబ్రిడ్ కేబుల్ బ్రిడ్జి పనులు త్వరలోనే ప్రారంభం అవుతాయని సంబంధిత అధికారులు తెలిపారు. కృష్ణా నదిపై తెలంగాణలోని సోమశిల, ఆంధ్రప్రదేశ్ లోని సిద్ధేశ్వరం గుట్టల మధ్య 1.08 కిలో మీటర్ల మేరకు ఈ ఐకానిక్ హైబ్రిడ్ కేబుల్ బ్రిడ్జి నిర్మించనున్నారు. దేశంలో ఇప్పటికే ఉన్న తీగల వంతెనల కన్నా మెరుగ్గా ఈ కేబుల్ బ్రిడ్జిని నిర్మించేందుకు పలు నమూనాలను కేంద్రం పరిశీలించింది. అందులో నుంచి ఒకదాన్ని ఎంచుకుని ఆ తరహాలో బ్రిడ్జి నిర్మాణానికి ఆమోదం ఇచ్చింది. ఈ మార్గానికి ఇప్పటికే జాతీయ రహదారి నంబర్ కేటాయించింది కూడా. పనుల పర్యవేక్షణకు ప్రత్యేక విభాగం కూడా ఏర్పాటు చేసింది కేంద్ర సర్కారు. వంతెన నిర్మాణ పనులను జాతీయ రహదారుల సంస్థ చూసుకుంటుంది. టెండర్లు ఆహ్వానించేందుకు ఏర్పాట్లు చేయాల్సిందిగా కేంద్ర మంత్రిత్వ శాఖ అధికారులకు సంస్థ ఆదేశాలు పంపినట్లు తెలుస్తోంది. వంతెన నిర్మాణంతో రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలకు మరింత సులువైన మార్గం ఏర్పడటంతో పాటు తెలంగాణ నుంచి తిరుపతికి కనీసం 70-80 కిలో మీటర్ల మేర దూరం తగ్గే అవకాశం ఉంది. చుట్టూ విశాలమైన శ్రీశైలం జలాశయం, నల్లమస అడవి, ఎత్తైన పర్వతాల మధ్య నిర్మించే ఈ వంతెన పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తుందని తెలిపారు. తెలంగాణ వైపున లలితాసోమేశ్వర ఆలయం, ఆంధ్రప్రదేశ్ వైపున సంగమేశ్వర ఆలయాన్ని చూడటానికి ఇదో కేంద్రంగా మారుతుందని అన్నారు. కృష్ణానదిపై నిర్మించే వంతెనపై పాదచారులు నడిచేందుకు పొడవైన గ్లాస్ వాక్‌వే కూడా ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. గ్లాస్ వాక్ వేతో నిర్మితం కానుండటంతో పర్యాటకంగా ఈ మార్గం టూరిస్ట్ డెస్టినేషన్ అవుతుందని అధికారులు అంటున్నారు. ఇంతటి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు పనులు అతి త్వరలోనే ప్రారంభం అవుతాయని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి

## 3 నెలలు ముందుగానే జాబితాలు

హైదరాబాద్, జూలై 8, : తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. చివరి వరకూ కాకుండా ఈసారి ముందుగానే అభ్యర్థుల ప్రకటన ఉంటుందని ప్రచారం జరుగుతోంది. నియోజకవర్గాల వారీగా భట్టి నుంచి నివేదిక కోరినట్లు సమాచారం. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాలను అగ్రనేత రాహుల్ గాంధీ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర సక్సెస్ అవ్వడంతో రాహుల్ కీలక బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. ఖమ్మం సభ తరువాత గన్నవరం బయల్దేరిన రాహుల్ తనతో పాటుగా భట్టిని కారులో వెంట బెట్టుకెళ్లారు. ఆ సమయంలో రాష్ట్రంలో పార్టీ పరిస్థితులపైన ఆరా తీసినట్లు సమాచారం. నేతల సమన్వయంపైనా భట్టితో చర్చించారు. రాహుల్ గాంధీ స్వయంగా తెలంగాణలో కాంగ్రెస్ పరిణామాలపై ఆరా తీస్తున్నారు. కర్ణాటక తరువాత తెలంగాణలో అధికారం దక్కించుకోవాలనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తుంది. ఈ సమయంలో ఎక్కడా



ఏ విషయంలోనూ ఉపేక్షించకూడదని రాహుల్ నిర్ణయించినట్లు కనిపిస్తోంది. పీపుల్స్ మార్చ్ యాత్ర ద్వారా భట్టి పడ్డ కష్టాన్ని రాహుల్ గుర్తించారు. తన సుదీర్ఘ యాత్ర ద్వారా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపటంతో పాటుగా పేదల వద్దకు పార్టీని తీసుకు వెళ్లటం, వారి సమస్యల పట్ల స్పందించటం పార్టీకి సానుకూలంగా మారిందని అధిష్ఠానం విశ్వసించినట్లు తెలుస్తోంది. ఖమ్మం సభ ముగిసిన తరువాత భట్టిని తనతో పాటుగా తీసుకెళ్లిన రాహుల్ కీలక మంతనాలు చేసినట్లు సమాచారం. రాహుల్ కారులోనే భట్టికి పార్టీ వ్యూహాలపైన కీలక సూచనలు చేశారని తెలుస్తోంది. ఎన్నికల మేనిఫెస్టో, అభ్యర్థుల ఎంపిక కీలకం కావటంతో వీటి పైన భట్టి అభిప్రాయాలను కోరినట్లు సమాచారం. పార్టీలో నెలకొన్న పరిస్థితులను వివరించిన భట్టి విక్రమార్క.. టికెట్ల ఖరారు పైన తన అభిప్రాయాలను వివరించారని తెలుస్తోంది. నియోజకవర్గాల వారీగా.. సామాజిక వర్గాల సమీకరణాలు దెబ్బతినకుండా పూర్తి అంచనాలతో నివేదిక కోరినట్లు సమాచారం. అభ్యర్థి ఎవరైనా గెలుపే ప్రామాణికం కావాలని భట్టి, రాహుల్ మంతనాల్లో నిర్ణయించారు. మొత్తం నియోజకవర్గాలకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిస్థితులు.. అభ్యర్థుల ఎంపికలో ఆయా నియోజకవర్గాల్లో తీసుకోవాల్సిన అంశాల పైన నివేదిక కోరినట్లు సమాచారం. దీంతో, భట్టికి రాహుల్ కీలక బాధ్యతలు అప్పగించినట్లైంది. ఎన్నికల సమయంలో చివరి నిమిషంలో టికెట్ల ఖరారు చేయటంతో ప్రతీ సారి సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ సారి ఎన్నికలకు ముందుగానే క్లారిటీ ఉన్న నియోజకవర్గాల్లో వచ్చే నెలలోనే టికెట్లు ఖరారు చేసే ఆలోచనలో పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది. పోటీ ఉన్న నియోజకవర్గాల్లోనూ అన్ని సమీకరణాలను పరిగణలోకి తీసుకొని ఎన్నికలకు మూడు నెలల ముందుగానే టికెట్లు ఖరారు చేసేందుకు రాహుల్ గాంధీ నిర్ణయించినట్లు పార్టీ వర్గాల సమాచారం. దీని ద్వారా చివరి నిమిషంలో సీట్ల కోసం వివాదాలు నివారించవచ్చని, అభ్యర్థుల ప్రచారానికి సమయం ఎక్కువగా ఇచ్చినట్లవుతుందని భావిస్తున్నారు. ఈ సమయంలో భట్టి నుంచి రాహుల్ నివేదిక కోరటంతో అభ్యర్థుల ఎంపికలో భట్టి విక్రమార్క చేసే సూచనలు, ఇచ్చే నివేదిక పార్టీ అభ్యర్థుల ఖరారులో కీలకంగా మారనుందని సమాచారం.

# ఎమ్మెల్యేలకు దళిత బంధు టెన్షన్

నల్గొండ, వరంగల్, జూలై 8, :ఇప్పుడున్న సిట్టింగ్ ఎమ్మెల్యేలందరికీ వచ్చే ఎన్నికల్లో అందరికీ టికెట్ ఇస్తం..ఇది ఒకటికి రెండు సార్లు పార్టీ మీటింగ్‌లలో తెలంగాణ సీఎం కేసీఆర్ స్వయంగా చెప్పిన మాట. దీంతో అంతా అనుకున్నట్లు జరిగితే బాగుంటుంది అని అందరూ సిట్టింగ్ ఎమ్మెల్యేలు అనుకున్నారు. కానీ ఇప్పుడు బీఆర్ఎస్ వర్గాల్లో అది కూడా ప్రగతి భవన్ సర్కిల్ లో జరుగుతున్న ప్రచారం తో సిట్టింగ్ లలో మళ్ళీ టెన్షన్ పుట్టిస్తోంది. ఇప్పుడున్న పరిస్థితులు మరీ ముఖ్యంగా.. దళిత బంధులాంటి ప్రతిష్టాత్మక స్కీమ్ లో ఎమ్మెల్యేల చేతివాటంపై సీఎం కేసీఆర్‌కు అందిన రిపోర్ట్స్ ను బట్టి 25 నుంచి 30 స్థానాల్లో సిట్టింగ్‌లను మార్చక తప్పదని ఆ పార్టీ ముఖ్య నేతలు డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కడ.. ఎవరికి టికెట్ ఇవ్వాలి..ఎవరికి టికెట్ ఇస్తే ఓడిపోతారో అనేది ఇప్పటికే ఒక బ్లూ ప్రింట్ సిద్దం చేసినట్లు తెలుస్తోంది. ఆ బ్లూ ప్రింట్ ఆధారంగానే 25 నుంచి 30 స్థానాల్లో సిట్టింగ్ లను పక్కన పెట్టక తప్పదనే అంచనాకు ప్రగతి భవన్ పెద్దలు వచ్చినట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాల వారీగా నాలుగైదు సర్వే రిపోర్ట్స్ ను బేరీజు వేసుకొని వీరికి టికెట్ మార్చక తప్పదని ప్రగతి భవన్ పెద్దలు ఒక అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. దానిలో భాగంగానే ప్రభుత్వ పథకాల్లో అవినీతి విషయాన్నీ ప్రస్తావించిన గులాబీ బాస్.. ఇదే రిపీట్ అయితే పార్టీ టిక్కెట్ కట్ చేయడమే కాదు పార్టీ నుండి సాగనంపడానికి కూడా వెనుకాడను అంటూ ఇటీవల హెచ్చరికలు చేయడం తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మరో వైపు బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, వైస్ షర్మిల తదితర విపక్ష నేతలు దళిత బంధులో అక్రమాలపై సీఎం కేసీఆర్ వ్యాఖ్యలను సుమోటా తీసుకోను విచారణ చెయ్యాలి అంటూ అప్పట్లో టార్గెట్ చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కనీసం నలుగురు సిట్టింగ్‌లు, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఇద్దరు, కరీంనగర్ జిల్లా లో ముగ్గురు, అదిలాబాద్ లో 3, రంగారెడ్డి 4, ఖమ్మం లో 3, నిజామాబాద్ 2, వరంగల్ లో 4, మెదక్ లో 4 సిట్టింగ్ లకు వచ్చే ఎన్నికల్లో టికెట్ కకట్ అనే వార్తలు జోరందుకున్నాయి. అటు సోషల్ మీడియాలో పలు స్థానాల్లో అభ్యర్థుల మార్పు తథ్యమన్న ప్రచారం సిట్టింట్ ఎమ్మెల్యేల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. ఎన్నికలకు కొన్ని మాసాల ముందే అభ్యర్థులను ప్రకటించాలని సీఎం కేసీఆర్ డిసైడ్ అయ్యారని తెలుస్తుంది. ఇప్పటికే పలు స్థానాల్లో సిట్టింగ్‌ల పేర్లను మంత్రి కేటీఆర్ ప్రకటించినా.. టికెట్ దక్కని వారికి ముందే సమాచారం ఇచ్చే అవకాశం లేదని పార్టీ ముఖ్య నేతలు మాట్లాడుకుంటున్నారు. టిక్కెట్ ఇవ్వడం లేదని హింట్ ఇస్తే వారు ఇతర పార్టీలకు జంప్ అయ్యే అవకాశం ఉండటంతో ఈ విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించాలని బీఆర్ఎస్ పెద్దలు భావిస్తున్నారు. అయితే సిట్టింగ్‌లకు టిక్కెట్ కోతలపై సీఎం కేసీఆర్ ఫిక్స్ అయ్యారు కాబట్టే మొన్నటి సమావేశంలో దళిత బంధు స్కీమ్‌లో పార్టీ ఎమ్మెల్యేల చేతివాటంపై ఓపన్ అయ్యారన్న టాక్ వినిపిస్తోంది. కేవలం కామెంట్స్ మాత్రమే కాదు.. ఎవరు ఎంత వాసులు చేశారన్న జాబితా కూడా గులాబీ బాస్ టేబుల్ ముందు ఉన్నట్టు కీలక సమాచారం. మొత్తానికి ఈ వార్తలతో పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో వణుకు మొదలయ్యింది. సొంతంగా సర్వే లు చేయించుకొని.. నియోజక వర్గాల్లో పరిస్థితి ని సరిదిద్దుకునే ప్రయత్నం సిట్టింగ్ లు చేస్తున్నారు.

## భారత రాష్ట్ర సమితి సన్నాహక సమావేశం



ఇబ్రహింపట్నం జూలై తేది 8 ప్రజాపాలన ప్రతినిధి :పోల్కంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గుండ్ల దానయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారత రాష్ట్ర సమితి సన్నాహక సమావేశము. ఈ సమావేశానికి పరిశీలకులుగా అబ్దుల్లాపూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల్ అధ్యక్షులు కొత్త కిషన్ గౌడ్ మాట్లాడుతూ. అందరు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాలను పాటిస్తూ ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమము లో సర్పంచ్ చెరుకూరి అండాలు-గిరి ,బ్యాంకు చైర్మన్ రాజశేఖర్ రెడ్డి,ఇబ్రహీంపట్నం యూత్ వైస్ ప్రెసిడెంట్ దొండ వినోద్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వార్డ్ మెంబెర్స్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహానేత మన రాజన్న.



ఎర్రుపాలెం జూలై 8 (ప్రజా పాలన ప్రతినిధి): మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహానికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏమి రెడ్డి సుధాకర్ రెడ్డి శనివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో పేద, బడుగు, బలహీన వర్గాలకు ఆరోగ్యశ్రీ అందుబాటులోకి తీసుకు వచ్చి ప్రజా డాక్టర్ అయిన వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతిని జరుపుకోవడం గర్వకారణమన్నారు. అనంతరం. కేక్ కట్ చేసి స్వీట్లు పంచి, రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి ,ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శ్రీనివాసరెడ్డి ,జెడ్పిటిసి శీలం కవిత, మధిర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్ గాంధీ, శీలం ప్రతాపరెడ్డి, వెంకట కృష్ణారావు, గుడేటి బాబురావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, నంద్రు జనార్ధన్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీటీసీ ఏరుకొండ ఇందిరా సుధీర్



సైదాపూర్ ప్రజా పాలన జూలై 8:సైదాపూర్ మండలం బొమ్మకల్ గ్రామంలో తెలంగాణ కార్మిక శాఖ కింద నమోదు కార్మికుల కోసం తెలంగాణ ప్రభుత్వం కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయగా అట్టి ఆరోగ్య శిబిరాన్ని ఏరుకొండ ఇందిర సుధీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు, రేపు కూడా వైద్య పరీక్షలు చేస్తారు. ఇప్పటికీ ఎవరైనా కార్మికులు లేబర్ ఇన్సూరెన్స్ చేసుకోనట్లయితే తప్పకుండా చేసుకోగలరని చెప్పారు. పేద కార్మికుల కోసం ప్రభుత్వం ఉచిత వైద్య సేవలు అందిస్తుందని అలాగే కార్మికుల కోసం ప్రమాద భీమా, ఆరోగ్య భీమా, కల్యాణలక్ష్మి అందిస్తుంది వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను అన్ని విధాల ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం నేను బొమ్మకల్ ప్రజలకు గతంలో సర్పంచిగా, ప్రస్తుతం ఎంపీటీసీగా ఉండి గ్రామానికి అనేక సేవలు చేశాను. అలాగే మునుముందు కూడా స్థానికంగా ఉంటూ ప్రజల అవసరాల నిమిత్తం ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను సక్రమంగా ప్రజలకు అందే విధంగా చేయగలని అన్నారు

## మద్దెల రాజమణికి నివాళులర్పించిన వైఎస్ షర్మిల



మధిర జూలై 8 ప్రజా పాలన ప్రతినిధి ఖమ్మం పట్టణంలో వైఎస్ఆర్ షర్మిల కార్యక్రమంలో భాగంగామద్దెల ప్రసాదరావును పరామర్శించిన వైఎస్ షర్మిలవైయస్సార్ తెలంగాణ పార్టీ దళిత విభాగం ఖమ్మం జిల్లా అధ్యక్షులు రిటైర్డ్ సిఐ డాక్టర్ మద్దెల ప్రసాద రావుని సతీమణి మద్దెల రాజమణి చిత్రపటానికి శనివారం వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మద్దెల ప్రసాదరావుని పరామర్శించి ఓదార్చారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ అభిమానులు పార్టీ నాయకులు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు చేపట్టిన సమ్మెకు ప్రజా ప్రతినిధులు ప్రజలు మద్దతు తెలపాలి



ఇబ్రహింపట్నం జూలై తేది 8 ప్రజాపాలన ప్రతినిధి: న్యాయ బద్ధమైన హక్కుల సాధన కోసం గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు చేపట్టిన సమ్మె కు ప్రజా ప్రతినిధులు ప్రజలు మద్దతు తెలపాలనిసి ఐ టీ యు మండల కన్వీనర్ పోచమోని కృష్ణ, గ్రామ పంచాయతీ యూనియన్ జేఏసీ చైర్మన్ గ్యార పాండు కోరారు. జీ పి కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మె మూడవ రోజు మంచాల మండల కేంద్రంలో జరిగింది. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ ఏ ప్రభుత్వ ఉద్యోగికి లేనంత తక్కువ 8500/- జీతం ఇస్తూ పని మాత్రం ఎక్కువ చేహించుకుంటున్నరని ఆవేదన వ్యక్తంచేశారు. ఏ ప్రభుత్వ ఉద్యగికీ లేనట్టుగా గ్రామ పంచాయతీ సిబ్బందికి మాత్రము 51 జీవో ప్రకారం మల్టీ పర్పస్ విధానం ద్వారా అన్ని రకాల పనులు చేయాలని నిబంధనలు పెట్టిందని అన్నారు. కార్మికులకు రాని పనులు చేహించడం వల్ల చాలా మంది కార్మికులు కరెంట్ షాక్ తో డ్రైవింగ్ రాక ట్రాక్టర్ బోల్తాపడి చాలా మంది కార్మికులు చనిపోతున్నారని చెప్పారు. కరోనా వైరస్ కాలంలో ప్రాణాలుకు తెగించి ముందుండి గ్రామాల్లో పారిశుధ్య పనులు అందించరని అన్నారు. కనీస వేతనం అమలు చేయకుండా కుటుంబం పోషన భారంగా మారింది నిత్యావసర ధరలు కూడా పెరగడం వలన తమ కుటుంబాలను వెళ్ళదియలేక రోడ్డున పడుతున్నారని చెప్పారు .కనీసం ఆరోగ్య భీమా ప్రయోజనాలు లేకా చాలా మంది అనారోగ్యంతో హాస్పిటల్లో పడి ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని అన్నారు .కాబట్టి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం అమలు చేయాలనీ అనేక సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెకు మద్దతు తెలపాలని కోరారు. గ్రామంలోని ప్రజా ప్రతినిధులు సర్పంచులు, ఎంపిటిసి లు ఇతర ప్రజా ప్రతినిధులు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఖాజా పాషా, భాస్కర్, నాయకులు జంగయ్య, శంకరయ్య, సురేష్, వెంకటేష్, స్వరూప, అర్జున్, యాదయ్య, దర్శన్, నర్సమ్మ, జంగమ్మా, నర్సింహా, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి జన్మ నక్షత్రం హెూమం కార్యక్రమం నిర్వహించిన సురమోని సత్యనారాయణ





ఇబ్రహింపట్నం జూలై తేది 8 ప్రజాపాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలో హరివరఅఖండక్షేత్రంలోపూర్వాభాద్ర నక్షత్ర పవమాన హెూమం, ప్రత్యేకంగా గోమాత పూజలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ శ్రీ ఆంజనేయ స్వామి జన్మ నక్షత్రం పూర్వాభాద్ర నక్షత్రం రోజున ప్రతీ నెల పవమాన హెూమం నిర్వహించాలని సంకల్పం జరిగింది. గత ఆరు నెలలుగా కొనసాగుతుందని, జరుగుతుందని ,ఈ హెూమంలో బాగంగా గణపతి పూజతో పాటు, గో పూజ జరుగుతుందని తెలిపారు..లోక కళ్యాణార్ధం, వీరపట్నం పరిసర ప్రాంతాలు సుభిక్షంగా, సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తు ఇక్కడ 108 అడుగుల పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట సంకల్పం జరుగుతుందని తెలిపారు. ఈ సంకల్పానుసారం గత కొన్ని సంవత్సరాల నుండి అందరూ దైవచింతన కలిగి ఉండాలనే ఉద్దేశంతో ప్రతి మంగళవారం హనుమాన్ చాలీసా పారాయణం ఆంజనేయ దండకంతో పాటు భజనల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని తారతమ్యాలు మరిచి,అందరిని బాగస్వాములను చేస్తూ త్వరలో పంచముఖ హనుమాన్ విగ్రహ నిర్మాణం చేసి ఈ ప్రాంతంతో పాటు ఈ రాష్ట్రానికి, దేశానికి గొప్ప పేరు వచ్చేలా ఈ నిర్మాణం, నిర్వహణ జరుగుతుందని అఖండ ట్రస్ట్ వ్యవస్థాపకులు సదా వెంకట్ తెలిపారు. ఈ రోజు జరిగిన హెూమంలో అఖండ క్షేత్ర నిర్వహికులు చందూ భక్తులకు కావాల్సిన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో అఖండ సభ్యులు శ్రీనివాస్, రమేష్, గోపాల్, చంద్రశేఖర్, శివ, సన్నీ, రాఘవేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు సర్పంచ్ లు సంఘీభావం



బోనకల్ , జులై 8 ప్రజాపాలన ప్రతినిధి:మండల సర్పంచ్ లు గ్రామ పంచాయితీ సిబ్బంది కి శనివారం సంఘీంభావం తెలియజేశారు, గోవిందాపురం ఎల్ గ్రామ సర్పంచ్ ఉమ్మినేనీ బాబు, ఆళ్ళపాడు గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతి రావు, చీరునోముల సర్పంచ్ ములకరపు రవి లు గ్రామ పంచాయితీ సిబ్బంది కి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు మాట్లాడుతూ గ్రామంలో కరోనా టైం గ్రామ పంచాయితీ సిబ్బంది చేసిన పని ని గుర్తించి వారిని ఉద్యోగులుగా గుర్తించాలని ముఖ్యమంత్రి ని కోరారు. ఈ కార్యక్రమంలో గోవిందాపురం ఎల్ గ్రామ సర్పంచ్ ఉమ్మినేనీ బాబు గ్రామ పంచాయితీ సిబ్బంది కి పండ్లు ఫలహారాలు పంపిణీ చేశారు. గ్రామ పంచాయితీ సిబ్బంది కోరుతున్నా వీధంగా సిబ్బంది కి 11వ పి ఆర్ సి ప్రకారం వేతనాలు అమలు చేయాలని కోరారు. ఈ సమ్మెలో పంచాయతీ కార్మికుల మండల కార్యదర్శి అంతోటి రమేష్, లింగమూర్తి, దారా సురేష్, ఆముదాల రంగారావు, అంతోటి నాగేశ్వరరావు, షేక్ దస్తగిరి, తోటపల్లి శ్రీను, మరీదు లక్ష్మణ, పిల్లలమర్రిసాంబశివరావు, తాళ్లూరి వెంకటేశ్వర్లు, పూజల శ్రీనివాసరావు, మరీదు పుల్లయ్య, మంద నాగరాజు, దారెల్లి జయరాజు, ఎన్నబోయిన నారాయణ, మల్లాది లింగయ్య పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన గొడిశాల గ్రామ సర్పంచ్ చింత లత



సైదాపూర్ ప్రజా పాలన జూలై 8: సైదాపూర్ మండలం,గొడిశాల గ్రామంలో తెలంగాణ కార్మిక శాఖ కింద నమోదు కార్మికుల కోసం తెలంగాణ ప్రభుత్వం కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయగా అట్టి ఆరోగ్య శిబిరాన్ని సర్పంచ్ చింత లత కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు, రేపు కూడా వైద్య పరీక్షలు చేస్తారు. ప్రస్తుతం గొడిశాల గ్రామంలో 400 లేబర్ కార్డ్స్ మంత్రమే ఉన్నాయి ఇంకా చాల మంది లేబర్ కార్డ్స్ తీసుకొని ఇన్సూరెన్స్ చేసుకోనట్లయితే తప్పకుండా చేసుకోగలరని చెప్పారు. పేద కార్మికుల కోసం ప్రభుత్వం ఉచిత వైద్య సేవలు అందిస్తుందని అలాగే కార్మికుల కోసం ప్రమాద భీమా, ఆరోగ్య భీమా, కల్యాణలక్ష్మి అందిస్తుంది. వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను అన్ని విధాల ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం నేను ప్రస్తుత సర్పంచిగా, ఉండి గ్రామానికి అనేక సేవలు చేశాను. అలాగే మునుముందు కూడా స్థానికంగా ఉంటూ ప్రజల అవసరాల నిమిత్తం ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను సక్రమంగా ప్రజలకు అందే విధంగా చేయగలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఫీల్డ్ అసిస్టెంట్ టెక్నకల్ అసిస్టెంట్ గ్రామపంచాయితీ వార్డ్ సభ్యులు. గొడిశాల గ్రామా బీ ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ చల్లూరి రాజు. పరిశుద్ధ కార్మికులు మరియు ఆశ వర్కర్స్ గ్రామా ప్రజలు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ గుమస్తాలు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మధిర జూన్ 8 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాటీ పరిధిలో స్థానిక ఎంపీడీవో ఎదుటగ్రామపంచాయతీ కార్మికులు వాళ్లకు ఉద్యోగ భద్రత కృస్తూ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మెకు దిగడం జరిగింది.. మధిర మున్సిపాటీ పరిధిలో స్లీపర్లకు 16,500 వేతనం చ్లెస్తున్న గవర్నమెంట్ గ్రామపంచాయతీలో ఉన్నటువంటి గుమస్తాలకు 8500 రూపాయల వేతనం చ్లెస్తుంది వేతన సవరణ చేయాలని సమ్మెకు దిగినటువంటి కార్మికులను బెదిరించి సమ్మె విరమింప చేయాలని చెప్పేసి అనుచివేత ధోరణి చూపిస్తున్నటువంటి ప్రభుత్వం మీద నిరసన తెయజేస్తూ కాంగ్రెస్ పార్టీ ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ గుమ్మస్తాలు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెయజేయడం జరిగింది మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ ఐ ఎన్ టి యు సి మధిర మండల అధ్యక్షుడు కోరంప్ల చంటి ఐ ఎన్ టి యు సి పట్టణ అధ్యక్షుడు షేక్ బాజీ మరియు కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలపడం జరిగిందిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దారా బాలరాజు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర్ రెడ్డి సర్పంచ్ పు బండ్ల చిట్టిబాబు సొసైటీ డైరెక్టర్ పత్తేపరపు సంగయ్య కర్నాటి రామారావు ఐలూరి సత్యనారాయణ రెడ్డి, షేక్ జహంగీర్, బిట్ర ఉద్దండయ్య, పగిడిప్ల డేవిడ్ , సంపసాల రామకృష్ణ, మాగం ప్రసాద్, ఆదిమూలం శ్రీనివాస్, ఎండి రహీం, మైలవరపు చక్రి మొదలగువారు పాల్గొన్నారు .

## పంది జయరాజ్ ఆధ్వర్యంలో వైయస్సార్ జయంతి వేడుకలు




ఇబ్రహింపట్నం జూలై తేది 8 ప్రజాపాలన ప్రతినిధి యాచారం మండలం స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు పంది జయరాజ్ ఆధ్వర్యంలో గున్ గ్రామంలో వైయస్సార్ విగ్రహానికి పులా మాలలు వేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా హాజరు అయిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ హాజరు అయ్యి ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలు మరువ లేనివి అన్నారు పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లు రాజీవ్ ఆరోగ్యశ్రీ రైతులకు ఉచిత విద్యుత్ పూర్తి స్థాయిలో రుణ మాపి 108 ఇంక ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ప్రజలను అన్ని విధాలుగా ఆదుకున్న గొప్ప ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర రెడ్డి ప్రజలు నిన్ను ఎప్పట్టికి మారువలేము రాజన్న మా గుండెలో కొలువైన దేవుడు నువ్వు అని అన్నారు ప్రతి వైయస్సార్ అభిమాని వైయస్సార్ ఆశయ సాధన కోసం పని చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలోవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడుదూసరి. వేణు ప్రసాద్ గౌడ్ఇబ్రహీంపట్నం మండలం యువజన విభాగం అధ్యక్షుడు గోరెంకాల నందకుమార్ ముదిరాజ్తదితరులు పాల్గొన్నారు .

## వ్యభిచార కూపాలుగా స్పాసెంటర్లు

హైదరాబాద్, జూలై 8, :ప్రగతి పథంలో విశ్వనగరం.. మినీ ఇండియాగా హైదరాబాద్ అభివృద్ధి పరుగులు.. ఇదంతా ఒకవైపు.. రెండోవైపు చూస్తే ఐకానిక్ సిటీపై మత్తు మరక.. పబ్బులు.. క్లబుల మాటున గబ్బు సిత్రాల్. స్పా ముసుగులో హైటెక్ వ్యభిచారం. డే అండ్ నైట్ ఖాకీల నిఘా.. అమల్లో కఠిన నిబంధనలు అయినా సరే పబ్‌ల్లో ఆగడాకు కళ్లెం ఎక్కడ అవును, స్పాసెంటర్లు వ్యభిచార కూపాలుగా మారుతున్నాయి. కొందరు డబ్బుమీద అత్యాశతో చేస్తున్న పాడు పనులు మిగిలిన వారిని బద్నాం చేస్తున్నాయి. విశ్వనగరంగా దూసుకుపోతున్న హైదరాబాద్‌పై ఇదో బ్లాస్పాట్‌గా తయారైంది. తాజాగా ఈ వివాదాస్పద ఫ్రేమ్‌లో బంజారాహిల్స్ జన్నత్ సెలూన్ అండ్ స్పా. మరోటి మహీ ఆయుర్వేదిక్ బ్యూటీ స్పా సెలూన్. మసాజ్ ముసుగులో వ్యభిచారం చేస్తున్న గలీజ్ సెంటర్లు ఇవి. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని జన్నత్ సెలూన్ అండ్ స్పా మీద అర్ధరాత్రి బంజారాహిల్స్ పోలీసుల దాడులు చేశారు. ఈ దాడుల్లో సెక్స్ వర్కర్లతో చేయిస్తున్న చీకటి బాగోతం వెలుగులోకి వచ్చింది. లోకలే కాదు నాన్ లోకల్ ఫ్లేవర్ కూడా ఉంది ఇక్కడ. ఎక్కడి నుంచో యువతులను తీసుకొచ్చి వ్యభిచారం నడుస్తోంది అక్కడ. సెక్స్ వర్కర్లతో పాటు.. స్పా నిర్వాహకుడు రత్లావత్ విజయ బాబు, విటుడు కైలావత్ రాజేందర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఇక సెకండ్ స్పాట్.. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10. ఇక్కడ స్పా సెంటర్ పేరు మహీ ఆయుర్వేదిక్ బ్యూటీ సెలూన్. ఇక్కడ పేరులోనే ఆయుర్వేదిక్.. కానీ లోపల అంతా థాయ్ మసా టైప్. చూడ్డానికి సంస్కారవంతమైన బోర్డు. కానీ లోన జరిగేదంతా ట్రిపుల్ ఎక్స్ మజా మస్తీ. ఆయుర్వేద థెరపీ ముసుగులో పచ్చి బూతు దందా నడుపుతున్నారు నిర్వాహకులు. వచ్చిన కస్టమర్లకు రేటును బట్టి సర్వీస్ ఇస్తున్నారు. మసాజ్ పేరుతో హైటెక్ వ్యభిచారం నిర్వహిస్తున్నారిక్కడ. అయితే, గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న ఈ వ్యవహారంపై పక్కా సమాచారం అందుకున్న పోలీసులు

## కార్పొరేషన్లో మౌలిక వసతుల కల్పనకు కృషి: మంత్రి మల్లారెడ్డి మేయర్ వెంకట్ రెడ్డి



మేడిపల్లి, జూలై 8 (ప్రజాపాలన ప్రతినిధి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని కార్మికశాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్లలోసీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్, మేయర్ జక్కా వెంకట్ రెడ్డి లతో కలిసి మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. అనంతరం కార్పొరేషన్లోని పలు డివిజన్లో అభివృద్ధి పనులను మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు మరియు స్థానిక నాయకులు మరియు వివిధ కాలనీల అధ్యక్షులు కార్యదర్శులు యూత్ నాయకులు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్ నూతన గృహాన్ని సందర్శించిన మంత్రి మల్లారెడ్డి మేయర్ వెంకట్ రెడ్డి



మేడిపల్లి, జూలై 8 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్ నూతన గృహాన్ని మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్, పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దర్గా దయాకర్ రెడ్డి, కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి, నాయకులతో కలిసి కార్మికశాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి సందర్శించి కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్ లకు మంత్రి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువత, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అడవి బిడ్డలకు బ్రాంచ్ మేనేజర్ చేయూత..





తల్లాడ, జులై 7 (ప్రజా పాలన న్యూస్):తల్లాడ మండలం స్థానిక తపాలా శాఖా అధికారి శైలజా వారి ధర్మ పతి యాస్ వి బి కుమార్, ఈ పుణ్య దంపతుల సుపుత్రులు విశాల్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం నాణ్యమైన రుచికరమైన వంటలు కూరలు అందించేందుకు మంచి విజయ నూనె యన్ జీ ఓ శ్రీనివాస్ కీ గతంలో కూడా ఇలా పలు మార్లు అందించి ఔదార్యం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్ ఘర్ బ్రాంచ్ మేనేజర్ శైలజా, రాంబాబు,హర్షిత,కె వీ ఛారి ,,మా రత్నమ్మ స్వాచ్ఛంద సేవా సొసైటి,, నిర్వాహకులు ఇస్నపల్లి శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొనీ విశాల్ కీ ఆశీస్సులు అందించి దాతలకు ధన్య వాదాలు తెలిపారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



ఎర్రుపాలెం జూలై 8 ప్రజాపాలన ప్రతినిధి ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలో చిన్న తిరుపతి గా పిలవబడుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం శనివారం నాడు గోవింద నామ స్వామి తో అధిక సంఖ్యలో శనివారం నాడు భక్తులు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు పూజలు నిర్వహించి అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు అందించారు



ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ తెలంగాణ లో ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో ఉన్న జమలాపురం గ్రామంలో తెలంగాణ చిన్న తిరుపతి భావిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి భక్తుడు అనుకున్న కోరికలు ఇస్తున్న వెంకటేశ్వర స్వామి దేవాలయం మన ప్రాంతంలో స్వామివారి ఉ ఒడటం మన అదృష్టంగా భావిస్తూ ప్రతి ఒక్కరు ఈ దేవాలయమును స్వామిని దర్శించుకుని ఆ వెంకటేశ్వర స్వామి కృపకు పాత్రుడైన కాగలరు ఈ కార్యక్రమంలో భక్తులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు

## 2వ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి



బోనకల్ జులై 8 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం ల సమస్యలను పరిష్కరించడానికి జులై 10, 11 తేదీలలో నిరవేదిక సమ్మెను నిర్వహించనున్నట్లు తెలంగాణా 2 వ ఏఎన్ఎం యూనియన్(ఏఐటీయూసీ ) రాష్ట్ర అధ్యక్షురాలు బడేటి వనజ తెలిపారు. రాష్ట్రవ్యాప్త ప్రచారంలో భాగంగా శనివారం చింతకాని,మధిర, బోనకల్ తదితర మండలాల్లో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సిహెచ్ విజయకుమారితో కలిసి ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రెండవ ఏఎన్ఎమ్ లతో వెట్టి చాకిరి చేపిస్తుందని ఆరోపించారు. 8 గంటల పని విధానంతో సహా ఈ హక్కు కూడా తమకు వర్తించటం లేదన్నారు. 36 రకాల రికార్డులను నిర్వహించాలని, 19 రకాల ఆన్లైన్ యాప్ లలో అనునిత్యం నివేదికలను అందించాలన్నారు. ఒకే విద్యారత కలిగిన, ఒకే రకమైన పని చేస్తున్న పర్మినెంట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మధ్య జీవితంలో చాలా వ్యత్యాసాలు ఉన్నాయన్నారు. పర్మినెంట్ ఉద్యోగులకు నెలకు లక్ష రూపాయలు వస్తే తమకు కేవలం 27,300 ఇస్తున్నారని ఆమె వాపోయారు. తెలంగాణ ప్రభుత్వం ది 26-02-2016 న విడుదల చేసిన జీవో నెంబర్ 16 లో సెకండ్ ఏఎన్ఎం లను కూడా చేర్చి భేషరతుగా రెగ్యులర్ చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బేషరతుగా రెగ్యులరేషన్ చేసేవరకు 100 శాతం గ్రాస్ శాలరీ తో పాటు 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, ఎవరైనా ఏఎన్ఎం మరణిస్తే 10 లక్షల ఎక్స్గ్రేషియా, మరణించిన వారి కుటుంబంలో అర్హతను బట్టి ఆరు నెలలోపు కారుణ్య నియమాంకాలు లాంటివి తక్షణమే అమలు చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జులై 10,11 తేదీలలో నిరవధిక సమ్మె చేయనున్నట్లు ఆమె ఈ సందర్భంగా తెలిపారు. అందులో భాగంగానే జులై 10వ తేదీ సోమవారం రోజున హైదరాబాదులోని వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ సమ్మెను విజయవంతం చేయాలని రాష్ట్రంలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం లకు ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## మరణం లేని మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి



మధిర రూరల్ జూలై 8 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ లివైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంసెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిమిరియాల వెంకటరమణ గుప్తాలి రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅపర భగీరథుడు,రైతు బాంధవుడు, ఆరోగ్యశ్రీ ప్రదాత,పేద బడుగు బలహీన వర్గాల గుండెల్లో చిరస్థాయిగా నిలచిపోయిన మహానీయుడు రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆయన మరణం లేని మహానేత. ఆరోగ్య శ్రీ, 104, 108 సేవలు, ఫీజు రీయింబర్స్మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, జలయజ్ఞం.. ఇలా ఎన్నో పథకాల రూపంలో ఆయన ఎప్పటికీ చిరంజీవే..ఉమ్మడి రాష్టంలో రైతులకు ఉచిత విద్యుత్ అందించి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయంలోనే అనేక బహులార్ధక ప్రాజెక్టులను నిర్మాణంలోకి నేటి ప్రభుత్వం అనుసరిస్తున్నపథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినవే అని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ఆయన సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారన్నారు. పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తీసుకురావాలన్న ఉద్దేశంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి ఎంతో మంది పేదలు ఉచిత గుండె వైద్యం అందేలా చొరవ తీసుకున్న మహా నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. పేద పిల్లలు కూడా ఉన్నత విద్యను అభ్యసించాలన్న ఉద్దేశంతో ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి పేద బడుగు బలహీన వర్గాల తోపాటు, దళిత గిరిజన విద్యార్థులకు సైతం ఇంజనీరింగ్ మెడికల్ కాలేజీలలో ప్రవేశం లభించేలా చర్యలు తీసుకున్నారన్నారు. లక్షలాదిమంది ఇంజనీర్లను, వైద్యులను ఈ సమాజానికి అందించిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిచావా వేణులి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లిదారా బాలరాజులి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లితూమాటి నవీన్ రెడ్డిలి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్లి బీసీ సెల్ అధ్యక్షుడు లిచిలువేరు బుచ్చి రామయ్యలి కిసాన్ సెల్ అధ్యక్షుడు లిదుంప వెంకటేశ్వర రెడ్డిలి ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు లికోరంపల్లి చంటిలి సర్పంచ్ లిపులి బండ్ల చిట్టిబాబులి కాంగ్రెస్ నాయకులు లికర్నాటి రామారావు, ఐలూరి సత్యనారాయణ, రెడ్డి సొసైటీ డైరెక్టర్ పత్తేపరపు సంగయ్యలి సోషల్ మీడియా కోఆర్డినేటర్ లిషేక్ జహంగీర్లి బీసీ సెల్ అధ్యక్షుడు లిబిట్ర ఉద్దండయ్యలి డివిజన్ కమిటీ అధ్యక్షులు లికోటా నాగరాజు, బోల్లెద్దు రాజేంద్ర, మాగం ప్రసాద్, బండారి నరసింహారావు, మోదుగు బాబు, ఆదిమూలం శ్రీనివాసరావు, నూర్ మొహమ్మద్, ఎర్రగుంట రమేష్, ఎండి రహీం, మైలవరపు చక్రి, సంపసాల రామకృష్ణ, జమీల్ పాషా, పగిడిపల్లి డేవిడ్, ఉట్ల రాంబాబులి మొదలగు వారు పాల్గొన్నారు

## పంట పొలాలలోకి హొటల్ల మురుగునీరు

**పొలాలలోకి వెళ్లాలంటే ముక్కు మూసు కోవాల్సిందే**
**గ్రామపంచాయతీలో ఫిర్యాదు చేసిన పట్టించు కోలేదు**
**హొటల్ వారితో పెట్టుకుంటే జైలుకు పోతారన్న ఇరిగేషన్ అధికారి**
**మమ్మల్ని నమ్మి వచ్చిన రైతులకు న్యాయం జరిగే వరకూ వెంటుంటామన్న బీఎస్పీ నాయకులు**
**తొందరగా రైతులకు మేలు చేస్తామన్న సర్పంచ్,గ్రామ కార్యదర్శి**



చేవెళ్ల.... (ప్రజా పాలన): రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం మోకిల గ్రామంలో శనివారం రైతుల పంట పొలాలలోకి మురుగునీరు తో బాధపడుతున్నామన్న రైతులు ప్రజా పాలన రిపోర్టర్ ను సంప్రదించి వారు మాట్లాడుతూ... మోకిలా గ్రామానికి చెందిన సర్వే నం,141 లోని 6-32 భూమిలోకి మా భూమికి ఎదురుగా ఉన్న నాలుగు హొటల్లకు సంబంధించిన ( రాఘవేంద్ర,అక్షయ టిఫిన్ సెంటర్లు, వన భోజనం,టీజ్ ) ఈ హొటల్లోనేని వ్యర్థ పదార్థాలతో కూడిన మురుగునీరు మా పంట పొలాల మీదికి వదిలేసారని పొలాలలోకి వెళ్లాలంటే ముక్కు మూసుకొని వెళ్లాల్సిందేనని రైతులు ఆవేదన చెందారు. ఎన్నిసార్లు హొటల్ వారికి చెప్పిన గ్రామ సర్పంచ్,కార్యదర్శి కి చెప్పిన చూసి చూడనట్టుగా పట్టించుకోవడంలేదని ఈ మురుగునీటి పైప్ లైన్ దగ్గర మేమందరం కలిసి మట్టి పోస్తే ఇరిగేషన్ వర్కింగ్ ఇన్స్పెక్టర్ లింగం వచ్చి ఇలా ఎందుకు పోసారని మీరు ఈ హొటల్ వారితో పెట్టుకుంటే జైలు పాలు కావడం తప్పదని హొటల్ వారికి ఇరిగేషన్ అధికారి అమ్ముడుపోయి రైతులమైన మమ్మల్ని బెదిరిస్తూ మాకు న్యాయం చేయడం లేదని,మా పంట పొలాల మీదికి ఈ వ్యర్ధపదార్థాలతో కూడిన మురుగునీరు రాకుండా పక్కనే ఉన్న విల్లా అండర్ డ్రైనేజ్ కాలువలో కలిపాలని ఈ మురుగు నీటితో ఏ పంట వేసిన పాడైపోవడం ఖాయమని ఈ భూముల పైనే ఆధారపడి జీవనం ఎలా తీస్తున్నామని,ప్రైవేటు వ్యక్తుల పైన చూపిస్తున్న శ్రద్ధ గ్రామ రైతులపై చూపించని నాయకులు అధికారులంటూ రైతులు మండిపడ్డారు. ఈ సందర్భంగా..బీఎస్పీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ టప్ప కృష్ణ మాట్లాడుతూ... ఇదే విషయంపై



రైతులు మా బిఎస్పి పార్టీని ఆశ్రయించారని రైతులతో కలిసి వారి పంట పొలాలను పరిశీలించడానికి వెళితే ముక్కు మూసుకొని తిరిగామని ఇదేం తీరని హొటల్ వారితో మాట్లాడితే మీరెక్కడ చెప్పుకుంటారో చెప్పుకోండి అన్నట్టుగా సమాధానం ఇచ్చారన్నారు. మా పార్టీని నమ్మి వచ్చిన రైతులకు న్యాయం జరిగే వరకు వారి వెంట ఉంటామని అన్నారు. ఇదే విషయంపై గ్రామ సర్పంచ్ సుమిత్ర మోహన్ రెడ్డి, గ్రామ కార్యదర్శి లక్ష్మీ తులసి, ఇరిగేషన్ వర్కింగ్ ఇన్స్పెక్టర్ లింగంతో మాట్లాడితే.. ఈ రెండు మూడు రోజుల్లో హొటల్ యజమానులను పిలిచి మాట్లాడి రైతుల పంట పొలాలలోకి ఈ మురుగునీరు పోకుండా చూసుకోవాలని తొందరగానే రైతులు ఇబ్బంది పడకుండా చుస్తామని అన్నారు. నేనొక రైతు నే రైతులను నేను బెదిరించలేదని వారి వెంటే నేనుంటానని ఇరిగేషన్ వర్కింగ్ ఇన్స్పెక్టర్ లింగం వారి వివరణగా తెలిపారు.

## సమస్య పరిష్కారం అయ్యేవరకు మీకు అండగా ఉంటాం

**సిఐటియు జిల్లా కార్యదర్శి కల్యాణపు వెంకటేశ్వరరావు**



బోనకల్ జులై 8 ప్రజా పాలన ప్రతినిధి: గ్రామపంచాయతీ వర్కర్ల రాష్ట్రవ్యాప్త సమ్మె శనివారానికి మూడో రోజుకి చేరుకుంది. సిపిఎం నాయకులు బోనకల్ మండల కేంద్రంలోని ఎండిఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమ్మె శిబిరాన్ని సందర్శించి కార్మికులకు సంఘీభావాన్ని తెలియజేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కల్యాణ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలకు గురిచేసిన మీరు అధైర్య పడకుండా ఐక్యతతో మీ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మెను కొనసాగించాలని, మీకు తోడుగా మేము అండగా ఉంటామని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరావు, మండల కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాస్ ప్రసంగించారు. కార్మికులకు సంఘీభావం తెలిపిన వారిలో పార్టీ మండల కమిటీ సభ్యులు గుగులోతు పంతు, గుగులోతు నరేష్, సిఐటియు మండల కన్వీనర్ వీరబాబు, బోనకల్ మాజీ సర్పంచ్ భూక్యా జాలు, బోనకల్ గ్రపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఉప్పర శ్రీను, బిల్లా విశ్వనాథం, ముష్టికుంట సిపిఎం నాయకులు అప్పచారి, చిరునోముల సిపిఎం నాయకులు నిమ్మ తోట ఖాన, నీలకంఠం రాము లు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబానికి చెక్ అందజేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహింపట్నం జూలై తేది 8 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండలంలోని ఉప్పరిగూడ గ్రామానికి చెందిన బుడ్డ సుగుణమ్మ కోహెడ గేటు దగ్గర యాక్సిడెంట్ కావడం వలన మరణించడం జరిగింది . సుగుణమ్మ కి బి అర్ ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండడం వలన 2 లక్షల రూపాయలు ప్రమాద బీమా చెక్కును పార్టీ ఇవ్వడం జరిగింది. ఆ యొక్క చిక్కును ఆమె కూతురు బుడ్డ రాధిక కి ఎలిమినేడు గ్రామంలో రంగారెడ్డి జిల్లా బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేతుల మీదగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఉప్పరిగూడ గ్రామ సర్పంచ్ బూడిద రాంరెడ్డి మరియు ఉప సర్పంచ్ బూడిద నర్సింహారెడ్డి బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టి మహేందర్ ముదిరాజ్ , ఎలుగ పెల్లి శ్రీరాములు యాదవ్ , బుట్టి శ్రీకాంత్ ముదిరాజ్ , మడపు శ్రీశైలం , మడుపు గోపాల్ , బోసుపల్లి చంద్రశేఖర్ పార్టీ నాయకులు నర్కుడి శ్రీనివాస్ ,బోసుపల్లి హరికృష్ణ మరియు కొంగరి నరసింహ పాల్గొన్నారు.

## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం అన్నదానం



మధిర జూలై 8 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధి లో స్థానిక వర్తక సంఘం లో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రతి శనివారం అ న్న గోవిందం జరుగును. ఈరోజు అన్నదానం దాతలు శ్రీమాన్ పుల్ల ఖండం శ్రీరామ్ ధర్మపత్ని శ్రావణి కుమారులు శ్రీయాన్, శ్రేయస్, చలువాది సామ్రాజ్యం వారి జ్ఞాపకార్థం కుమారుడు అనిల్ గోపి, వేముల పవన్ కుమార్ ధర్మపత్ని లక్ష్మి వారిఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కపిలవాయి జగన్మోహన్రావు, వెచ్చ శ్రీనివాసరావు, వేముల ఆంజనేయులు, తదితరులు మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## అన్ని దానాలలో కెల్లా అన్నదానం



మధిర రూరల్ జూలై 8 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మెయిన్ రోడ్ లోని వినాయక గుడి వద్ద మున్సిపాలిటీలో పనిచేస్తున్న రేవతి కుమారుడు సాయి శివ కార్తికేయ పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన వినాయక ఆలయ కమిటీ చైర్మన్ బాణాల శంకరాచారి. ఈ సందర్భంగా దాత రేవతి మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాలలో కల్లా అన్నదానం మిన్న అని అన్నదాతలను అభినందించారు. ప్రతి ఒక్కరూ పుట్టినరోజు పెళ్లిరోజు సందర్భంగా వినాయకుని గుడి వద్ద అన్నదాన కార్యక్రమంనకు ఆర్థిక సహకారం అందించవలసినది గా కోరారు. ఈకార్యక్రమంలో పూజారి రవి శాస్త్రి, వలిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.




# డైనోసార్ "సలార్".. టీజర్ కి దద్దరిల్లిన రెస్పాన్స్.!



పాన్ ఇండియా డైనోసార్ యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం "సలార్" కోసం అందరికీ తెలిసిందే. మరి సలార్ చిత్రం నుంచి మొన్ననే అవైటెడ్ టీజర్ కట్ రిలీజ్ చేయగా దీనికి మొదటి రోజుకి ఇండియన్ సినిమా దగ్గర బిగ్గెస్ట్ రికార్డు రెస్పాన్స్ కొల్లగొట్టింది. ఇక లేటెస్ట్ గా అయితే ఈ మాసివ్ టీజర్ ఏకంగా 100 మిలియన్ వ్యూస్ తో మరో సెన్సేషనల్ రికార్డు అయితే అందుకొని సెన్సేషనల్ ఫీట్ ని సెట్ చేసింది. దీనితో ఈ టీజర్ మరో ఫాస్టెస్ట్ 100 మిలియన్ టీజర్ గా నిలవగా ప్రభాస్ కెరీర్ లో కూడా మరో 100 మిలియన్ టీజర్ గా అయితే ఇది ఆదిపురుష్, సాహో చిత్రాల తర్వాత నిలిచింది. మరి ఈ మాసివ్ రికార్డు ఉన్న ఏకైక హీరోగా కూడా ప్రభాస్ ఇప్పుడు నిలిచాడు. ఇక ఈ భారీ చిత్రానికి రవి బస్రూర్ సంగీతం అందించగా హొంబళే ఫిల్మ్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు. అలాగే ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ఈ సెప్టెంబర్ 28న గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది.

# ఫైనల్ గా "గేమ్ చేంజర్" పై సాలిడ్ అప్డేట్.!

గ్లోబల్ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా కియారా అద్వానీ హీరోయిన్ గా మావెరిక్ దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తున్న మాసివ్ పాన్ ఇండియా చిత్రం "గేమ్ చేంజర్". మరి సినిమా స్టార్ట్ అయ్యిన తర్వాత ఈసారి వచ్చిన గ్యాప్ నే చాలా ఎక్కువ కాగా ఫ్యాన్స్ అయితే ఈ సినిమా షూట్ సహా ఇతర అప్డేట్స్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తూ వచ్చారు. పైగా ఆ మధ్య అయితే మేకర్స్ పై నెగిటివ్ ట్రెండ్ కూడా చేశారు. అయితే ఇక ఎట్టకేలకు ఈ సినిమాపై సాలిడ్ అప్డేట్ ఇప్పుడు తెలుస్తుంది. ఈ సినిమా బ్యాలన్స్ షూటింగ్ అయితే ఈ జూలై 10 లేదా 11 నుంచి రీస్టార్ట్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ అయ్యింది. ఇక ఈ షెడ్యూల్ లో అయితే శంకర్ పలు భారీ యాక్షన్ సీక్వెన్స్ లు సహా పలు ఇంపార్టెంట్ సీక్వెన్స్ లను తెరకెక్కించనున్నారట. అలాగే షెడ్యూల్ అంతా కూడా హైదరాబాద్ లోనే ప్లాన్ చేయబడింది అని తెలుస్తుంది.




# సమంతని రీచ్ కాలేని తమన్నా..!

ఒకప్పుడు అంటే సినిమాల్లో స్పెషల్ ఐటం సాంగ్స్ కోసం ప్రత్యేకమైన డ్యాన్సర్స్ ఉండేవారు. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది స్టార్ హీరోయిన్స్ తోనే ఆ స్పెషల్ సాంగ్స్ చేయిస్తున్నారు. స్టార్ హీరోయిన్స్ ఈ స్పెషల్ సాంగ్స్ చేయడం వల్ల సినిమాకు ఎంతోకొంత ప్లస్ అవుతుందన్న భావనతో ఈ సాంగ్స్ వారితో చేయిస్తున్నారు. అయితే ఈ స్పెషల్ సాంగ్స్ విషయంలో కూడా ఎంత ఆఫర్ ఇచ్చినా చేయనని చెప్పే భామలు ఉన్నారు. ముఖ్యంగా కెరీర్ లో అవకాశాలు కాస్త సన్నగిల్లాయి అనిపించిన ప్రతిసారి ఒక స్పెషల్ సాంగ్ చేసి ఆడియన్స్ ని అలరిస్తున్నారు హీరోయిన్స్. స్పెషల్ ఐటెం సాంగ్స్ విషయంలో హీరోయిన్స్ ఎవరి వెర్షన్ వారిది అన్నట్టుగా ఉంటుంది. స్టార్ క్రేజ్ ఉన్నా సరే అల్లు అర్జున్ పుష్ప 1 లో సమంత ఉ అంటావా మావా అంటూ ఓ ఊపు ఊపేసింది. పాన్



ఇండియా లెవెల్ లో ఈ సినిమా చేసిన హంగామా అంతా ఇంతా కాదు. సమంత స్పెషల్ సాంగ్స్ చేయడం చాలా అరుదు. పుష్ప కి ఆమె స్పెషల్ సాంగ్ సూపర్ హైలెట్ గా నిలిచింది. ఇక తన కెరీర్ మొదటి నుంచి ఓ పక్క స్టార్ హీరోలతో నటిస్తూ మరోపక్క స్పెషల్ సాంగ్స్ చేస్తూ వచ్చింది మిల్కీ బ్యూటీ తమన్నా. సినిమాలైతే ఏంటి సాంగ్స్ అయితే ఏంటి దేనికైనా రెడీ అంటూ తమన్నా తన సత్తా చాటుతూ వచ్చింది. తెలుగుతో పాటుగా కన్నడ తమిళ సినిమాల్లో కూడా స్పెషల్ సాంగ్స్ చేసింది. లేటెస్ట్ గా సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తున్న జైలర్ సినిమాలో కూడా తమన్నా ఒక సాంగ్ తో ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేసింది. రజిని జైలర్ సినిమాలో కథానాయిక కూడా తమన్నానే. ఈ సినిమా నుంచి కావాలా సాంగ్ లేటెస్ట్ గా రిలీజైంది. సినిమాలో ఇదొక స్పెషల్ సాంగ్ లానే డిజైన్ చేశారు మేకర్స్. అనిరుద్ రవిచందర్ మ్యూజిక్ అందించిన ఈ సాంగ్ జస్ట్ ఓకే అనిపించుకుంది.

ఈ సాంగ్ లో తమన్నా ఓ రేంజ్ లో రెచ్చిపోయి నటించింది. అయితే తమన్నా ఎంత గ్లామర్ షో చేసినా పుష్ప ఉ అంటావా సాంగ్ రేంజ్ లో కావాలా సాంగ్ లేదని ఆడియన్స్ టాక్. ఉ అంటావా సాంగ్ రిలీజ్ అవడమే ఆలస్యం ప్రేక్షకులకు బాగా ఎక్కేసింది. కావాలా సాంగ్ మాత్రం తమన్నా కోసం తప్ప మిగతా ఏ యాస్పెక్ట్ లో మెప్పించలేకపోయారు. ఎలా చూసినా సరే సమంతని రీచ్ అవడంలో తమన్నా వెనకపడ్డదని చెప్పొచ్చు.

# త్రిష.. 40లో కూడా ఇంత బిజీనా

సౌత్ ఇండియాలో స్టార్ హీరోయిన్ గా సుదీర్ఘ కాలం తన ప్రస్థానం కొనసాగించిన అందాల భామ త్రిష. ఈ బ్యూటీ కెరియర్ ఆరంభంలోనే మెగాస్టార్ చిరంజీవి ప్రభాస్ లాంట స్టార్స్ కి జోడీగా నటించింది. ఈ బ్యూటీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి రెండు దశాబ్దాలకి పైగా అవుతోంది. అయితే కెరియర్ ఎండ్ అయ్యే సమయంలో మరల మణిరత్నం పొన్నియన్ సెల్వన్ సినిమాలో లీడ్ రోల్ చేసింది. ఈ సినిమా మరల త్రిష ఇమేజ్ ని అమాంతం పెంచేసింది. ప్రస్తుతం అదే ఇమేజ్ తో స్టార్ హీరోయిన్స్ కి సైతం పోటీ ఇస్తూ తమిళంలో విజయ్ కి జోడీగా లియో చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది. మరో వైపు తెలుగులో మెగాస్టార్ చిరంజీవితో జత కట్టబోతోంది. చిరంజీవితో కెరియర్ స్టార్టింగ్ లో స్టాలిన్ మూవీలో త్రిష నటించింది. మరల ఇన్నేళ్ళ తర్వాత బ్రో డాడీ రీమేక్ లో నటిస్తోంది. త్వరలో ఈ సినిమాకి సంబంధించి అఫీషియల్ ఎనౌన్స్ మెంట్ రానుంది. దీంతో పాటు మలయాళంలో టోవినో థామస్ తో ఒక మూవీలో నటిస్తోంది. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా లెవల్ లోనే ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతోన్నట్లు తెలుస్తోంది. ఇలా మూడు భాషలలో మూడు సినిమాలు చేస్తోన్న త్రిష నుంచి త్వరలో మరికొన్ని సినిమాలు వచ్చే ఛాన్స్ ఉందంట. ఫిమేల్ సెంట్రిక్ కథల కంటే ప్రస్తుతం ఉన్న ఇమేజ్ తో మరికొంత కాలం కమర్షియల్ చిత్రాలలో త్రిష నటించాలని అనుకుంటుందంట. అయితే ఆమె నెక్స్ట్ కెరియర్ లో తమిళంలో లియో మూవీ డిసైడ్ చేయనుంది. తెలుగులో మాత్రం మెగాస్టార్ చిరంజీవి వెంకటేష్ నాగార్జున లాంటి సీనియర్ హీరోలకి జోడీగా నటించే అవకాశాలు అయితే ఉన్నాయి. బాబీ దర్శకత్వంలో బాలకృష్ణ చేయబోయే సినిమా కోసం కూడా త్రిష పేరుని పరిశీలిస్తున్నారని ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతం ఈ బ్యూటీ వయస్సు 40 ఏళ్ళు. అయిన కూడా వన్నె తగ్గని అందాలతో ప్రెజెంట్ జెనరేషన్ హీరోయిన్స్ కి త్రిష పోటీ ఇస్తోంది. వయస్సు పెరుగుతున్న కొద్ది అదిరిపోయే అందంతో మెరిసిపోతోంది. ఈ నేపథ్యంలోనే ఈ బ్యూటీకి అవకాశాలు పెరుగుతున్నాయని చెప్పొచ్చు.



# నాగ్ టబు.. మరోసారి..

ప్రతి సినిమాలో హీరోతో పాటు హీరోయిన్ ఉంటుంది. సినిమా సినిమాకీ హీరో హీరోయిన్ కాంబినేషన్లు మారిపోతూ ఉంటాయి. అయితే ఎంత మంది హీరోయిన్లతో నటించినా కొంత మందితో మాత్రం పెయిర్ బాగా సెట్ అవుతుంది. వారి కాంబినేషన్ ని ప్రేక్షకులు మళ్లీ మళ్లీ చూడాలని కోరుకుంటారు. అలాంటి ఎవర్ గ్రీన్ కపుల్స్ లో నాగార్జున్- టబు కూడా ఒకరు. ఈ జంటకు మామూలు ఫ్యాన్ ఫాలోయింగ్ లేదు. ఒకప్పుడు వీరిద్దరి కాంబినేషన్ లో సూపర్ హిట్ సినిమాలు వచ్చాయి. ముఖ్యంగా నిన్నే పెళ్లాడత సినిమా ఇప్పుడు టీవీలో వచ్చినా ఆ టీవీకి అతుక్కొని పోయి సినిమాలు చూసేవారు చాలా మంది ఉన్నారు. ఆ మూవీలో ప్రేమను చూపించిన విధానం అందరినీ ఆకట్టుకుంది. ఆ మూవీలో పాటు వారిద్దరి





కెమిస్ట్రీకి మెస్మరైజ్ కానివారు ఎవరూ లేరేమో. ఆ తర్వాత వీరు ఆవిడ మా ఆవిడ సినిమాలో కలిసి నటించారు. ఆ తర్వాత మళ్లీ ఈ హిట్ పెయిర్ కలిసి నటించింది లేదు. కానీ తాజాగా ఈ ఎవరీ గ్రీన్ పెయిర్ మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చి సందడి చేయడానికి రెడీ అవుతోంది. నాగార్జున ఆర్ఎక్స్ 100 ఫేమ్ డైరెక్టర్ అజయ్ భూపతితో ఓ సినిమా చేయడానికి ఇటీవల సైన్ చేశారు. కాగా ఆ సినిమాలో నాగార్జున సరసన టబుని తీసుకోవాలని అనుకుంటున్నారట. ఇదే విషయాన్ని టబు ముందు ఉంచినట్లు తెలుస్తోంది. మరి ఆమె అంగీకరించిందీ లేనిదీ మాత్రం తెలియలేదు. ఒకవేళ ఓకే చెబితే మాత్రం ఈ సూపర్ వీరిద్దరి కాంబినేషన్ కోసమైనా చూసేయవచ్చు. ఇక డైరెక్టర్ అజయ్ భూపతి ప్రస్తుతం మంగళవారం అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ మూవీ ట్రైలర్ ని ఇటీవల విడుదల చేయగా అందరినీ ఆకట్టుకుంది. మరి ఈ మూవీ విడుదల తర్వాత నాగార్జున తో సినిమా పట్టాలెక్కే అవకాశం ఉంది. మరి ఆయన నాగార్జున ఏ విధంగా చూపిస్తారో చూడాలి. మరోవైపు నాగార్జున గతేడాది బంగార్రాజుతో హిట్ కొట్టాడు. ఆ తర్వాత ఘోస్ట్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాగా మిశ్రమ స్పందన వచ్చింది. తర్వాతి సినిమా తో బ్లాక్ బస్టర్ కొట్టాలని ఎదురు చూస్తున్నారు. ఇక టబు విషయానికి వస్తే బాలివుడ్ లో అదరగొడుతోంది. కార్తీక్ ఆర్యన్ భూల్ భూలాయా మూవీలో డ్యూయల్ రోల్ లో నటించి అందరినీ ఆకట్టుకుంది. చాలా కాలం తర్వాత తెలుగులోకి అడుగుపెడుతున్న ఆమె ఎలాంటి హిట్ అందుకుంటారో చూడాలి.

# "బేబి" నెగిటివ్ ఫీడ్ బ్యాక్ పై హీరో రెస్పాన్స్!

యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ఆనంద్ దేవరకొండ హీరోగా యంగ్ హీరోయిన్ వైష్ణవి చైతన్య హీరోయిన్ గా ప్రముఖ రచయితా దర్శకుడు సాయి రాజేష్ తెరకెక్కించిన లేటెస్ట్ బ్యూటిఫుల్ లవ్ స్టోరీ చిత్రం "బేబి". మరి "కలర్ ఫోటో" లాంటి అందమైన కథని ఇచ్చిన తాను మరో లవ్ స్టోరీ చేస్తుండడంతో దీనిపై మంచి హైప్ నెలకొంది. పైగా పాటలు కూడా సెన్సేషనల్ చార్ట్ బస్టర్స్ కావడం మరో హైలైట్. అయితే ఈ సినిమా విషయంలో మాత్రం మొదటి నుంచి కూడా హీరోయిన్ ని డీ గ్లామరస్ గా చూపించడం అనే కోణంపై చాలానే నెగిటివ్ కామెంట్స్ వచ్చాయి. ఇన్ ఫాక్ట్ నిన్న ట్రైలర్ వచ్చాక కూడా వస్తున్నాయి అదేంటో..అయితే అలాగే హీరోయిన్ ట్రాన్స్ఫర్మేషన్ పై కూడా లేటెస్ట్ గా నెగిటివ్ ఫీడ్ బ్యాక్ రాగా సినిమా యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ సాలిడ్ ఆన్సర్ ఇచ్చాడు. ఇలాంటి కామెంట్స్ నిజానికి అనవసరం, సినిమా చూసిన తర్వాత మీరు మీ అభిప్రాయాన్ని చెప్పడం బెటర్ అంటూ రిప్లై ఇచ్చాడు. తాను కూడా చెప్పింది నిజమే ఈ మధ్య కాలంలో జస్ట్ టీజర్ లు ట్రైలర్ లు చూసే సినిమా మొత్తాన్నే జస్టిస్ చేసేస్తున్నారు. అలాంటప్పుడు సినిమా రిలీజ్ లు ఎందుకు జస్ట్ ట్రైలర్ లు టీజర్ చేస్తే సరిపోతుందిగా వాళ్ళకి. ఇక మాస్ మూవీ మేకర్స్ చాలా కాన్ఫిడెన్స్ గా ఉన్న ఈ చిత్రం ఈ జూలై 14న థియేటర్స్ లో రిలీజ్ కాబోతుంది.

Ph: 7660027682
SNEHA MACS Ltd
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
Regd.No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 22 YEARS CELEBRATIONS
మీ డిపాజిట్ 7 సం.కే రెట్టింపు (DOUBLE)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ల కు చదువుకు, పెళ్లి కోసం కానుకగా
5 సం.ల ఫిక్స్ డ్ డిపాజిట్ పై 12% వడ్డీ
గత 20 సం.లు గా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.No.6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004
Email: snehamacsltd@gmail.com

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989